చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 99 విశాఖపట్నం గురువారం 24 డిసెంబర్ 2020 8 పేజీలు వెల : 5.00



# సమగ్ర ప్రతిపాదనలతో వస్తేనే చర్చలు

### తేల్చి చెప్పిన రైతు సంఘాలు

**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 24 (ప్రజాపాలన) :** నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని అటు రైతులు, కావాలంటే సవరణలు చేసైనా సరే అమలు చేస్తామని ఇటు కేంద్రం మొండిపట్టు పడుతోంది. దీంతో కొద్ది రోజులుగా చేపట్టిన రైతుల ఆందోళనలు తగ్గుముఖం పట్టడం లేదు. ఇద్దరి మధ్య జరుగుతున్న చర్చలు కూడా ముందుకు సాగడం లేదు. ఈ క్రమంలో చర్చలకు రమ్మంటున్న కేంద్రం ఆహ్వానాన్ని రైతు సంఘాలు తిరస్కరించాయి. గతంలో పంపిన సవరణలను ఇప్పటికే తిరస్కరించామని, మళ్లీ వాటిని పంపొద్దు అని కోరాయి. కాలయాపనతో రైతుల నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీయాలని కేంద్రం చూస్తోందని, కానీ దీని పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని రైతు సంఘాలు హెచ్చరించాయి. కేంద్ర ప్రభుత్వం సమగ్ర ప్రతిపాదనలతో రావాలని, అప్పుడే తిరిగి చర్చలను ప్రారంభిస్తామని తేల్చి చెప్పాయి. రైతుల ఐక్యవేదిక పేరుతో కేంద్రానికి లేఖ రాశామని, రాత పూర్వక హామీలతో చర్చలకు రావాలని కోరుతున్నామని తెలిపాయి. రైతులు చర్చలకు సిద్ధంగా లేరనే ప్రచారం అవాస్తవమని

మిగతా 2లో..

# కచ్చితమైన పర్యవేక్షణ ఉండాలి

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి



**అమరావతి, డిసెంబర్ 23 (ప్రజాపాలన) :** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ, వార్డు సచివాలయాలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బుధవారం సమీక్షనిర్వహించారు. గ్రామ, వార్డు సచివాలయాలు మరింత మెరుగ్గా, సమర్థవంతంగా పని చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సచివాలయాల సిబ్బంది పనితీరుపై కచ్చితమైన మానిటరింగ్ ఉండాలన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద 1902 నంబరును కచ్చితంగా డిస్‌ప్లే చేయాలని ముఖ్యమంత్రి జగన్ స్పష్టం చేశారు. గ్రామ, వార్డు సెక్రటేరియట్‌లలో ప్రజల సమస్యలు, గ్రీవెన్స్ కోసం కూడా ఈ ఏర్పాటు చేయడం ద్వారా సచివాలయాల సిబ్బంది పనితీరుపై ఫీడ్ బ్యాక్‌కు ఉపయోగపడుతుందని సీఎం జగన్ అభిప్రాయపడ్డారు. గ్రామ సచివాలయంలోనే సబ్ రిజిస్ట్రార్ విధులు కూడా నిర్వహించాల్సి ఉన్నందున అందుకు తగిన విధంగా సన్నాహాలు చేయాలని అధికారులను ఆదేశించారు. దీనివల్ల ఆ గ్రామ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలందుతాయన్నారు. ఇక గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంటులకు శిక్షణ ఇవ్వాలని జగన్ ఆదేశించారు. శిక్షణ పూర్తయిన తర్వాత శాఖాపరమైన పరీక్ష నిర్వహించాలన్నారు. ఇందులో క్వాలిఫై అయితేనే వారికి ప్రొబేషనరీ పీరియడ్ పూర్తవుతుందని, ఇందుకోసం ప్రతి 3 నెలలకు ఒకసారి పరీక్ష నిర్వహించేలా చూడాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. విలేజ్ లెవల్ అగ్రికల్చర్ కమిటీలు కూడా ఏర్పాటు చేయాలని జగన్ సూచించారు. ఇప్పటికే మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో అగ్రికల్చర్ కమిటీలు ఉన్నందున వాటితో సమన్వయం చేసుకునే వెసులుబాటు ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పనితీరు వారి భాధ్యతలపై అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రస్తుతం 3.95 లక్షల మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ

మిగతా 2లో..

## కరోనా-2 కలకలం

### యూకే రిటర్న్స్.. 20 మందికి పాజిటివ్

### కొత్త వైరస్ ఆనవాళ్ల కోసం మరిన్ని పరీక్షలు



**న్యూఢిల్లీ/ముంబై, డిసెంబర్ 23 (ప్రజాపాలన) :** బ్రిటన్‌లో తాజాగా గుర్తించిన కొత్త రకం కరోనా వైరస్ భారత్‌లో కూడా అడుగుపెట్టిందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. లండన్ నుంచి భారత్ లోని వివిధ రాష్ట్రాలకు వచ్చిన విమాన ప్రయాణికులకు నిర్వహించిన పరీక్షల్లో 20 మందికి కరోనా పాజిటివ్‌గా తేలింది. అయితే, వారిలో కొత్తగా గుర్తించిన వైరస్ స్ట్రెయిన్ ఉన్నదీ, లేనిదీ

మిగతా 2లో..

## 4 బిల్లులకు గవర్నర్ ఆమోదం



**అమరావతి, డిసెంబర్ 23 (ప్రజాపాలన) :** ఇటీవల ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన 4 బిల్లులకు గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ ఆమోదం తెలిపారు. గవర్నర్ ఆమోదం తెలిని బిల్లులతో ఫిష్ ఫీడ్ క్వాలిటీ కంట్రోల్ బిల్లు, వ్యవసాయ భూముల మార్పిడి సవరణ బిల్లు, స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బిల్లు, ఎఫ్‌ఆర్‌బీఎం సవరణ బిల్లు ఉన్నాయి. గవర్నర్ ఆమోదంతో ఈ నాలుగు బిల్లులు చట్టాలుగా మారాయి. గవర్నర్ పేరిట రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసింది.

## జనవరి 9న అమ్మఒడి అందజేస్తాం



**తిరుపతి, డిసెంబర్ 23 (ప్రజాపాలన) :** ఈ నెల 26లోపు అమ్మ ఒడి లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తామని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. ఆయన బుధవారమిక్కడ మీడియాతో మాట్లాడుతూ.. గ్రామ సచివాలయాల్లో అభ్యర్థుల జాబితా పెడతామని, అందులో పేరులేని అర్హులైనవారు మళ్లీ నమోదు చేసుకోవచ్చని అన్నారు. 30న తుది జాబితా ప్రకటిస్తామని తెలిపారు. జనవరి 9న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అమ్మ ఒడి నగదును తల్లుల ఖాతాలో వేస్తామన్నారు. ప్రయివేటు స్కూల్ విద్యార్థులకు కూడా అమ్మ ఒడిని ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పెద్దమనసుతో ప్రకటించారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన

మిగతా 2లో..

## ఎస్సీ విద్యార్థులపై కేంద్రం వరాలు

### స్కాలర్‌షిప్ మొత్తాన్ని ఐదు రెట్లు పెంచిన కేంద్రం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 21 ప్రజాపాలన :** ఎస్సీ విద్యార్థులకు భారీగా పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు అందించేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈమేరకు బుధవారం సమావేశమైన కేంద్ర కేబినెట్ స్కాలర్‌షిప్ మొత్తాన్నిఐదు రెట్లు పెంచుతున్నట్లు ప్రకటించింది. వచ్చే ఐదేళ్లలో 4 కోట్ల మంది ఎస్సీ

మిగతా 2లో..

## మరింత పారదర్శకతతో పని చేస్తాం: డీజీపీ




**అమరావతి, డిసెంబర్ 23 (ప్రజాపాలన) :** 2020లో పోలీసులు ఎన్నో ఛాలెంజ్‌లు ఎదుర్కొన్నారని డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాణాలొడ్డి పని చేశారని తెలిపారు. జాతీయ స్థాయిలో ఏపీ పోలీస్ యాప్‌కు బంగారు పతకం వచ్చిందన్నారు. బుధవారం ఆయన పోలీసు శాఖ వార్షిక నివేదిక మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోవిడ్ కట్టడికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరితంగా స్పందించిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలో కరోనాను విజయవంతంగా ఎదుర్కొన్నామని తెలిపారు. పోలీసులు కోవిడ్ ఫ్రంట్ లైన్‌లో ఉండి ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో 14 వేల మంది ఏపీ పోలీసులు మహమ్మారి బారిన పడగా, 109 మంది చనిపోయారని, వారి కుటుంబాలకు సెల్యూట్ చేస్తున్నామన్నారు.

**పోలీసు శాఖకు ఎన్నో అవార్డులు**

'పీపుల్ ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది ప్రధాన లక్ష్యం. పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అందుబాటులో ఉండేలా పోలీసింగ్ తీసుకొచ్చాం. పోలీసులు, ఏపీ ప్రభుత్వం నిబద్ధత కారణంగా మాకు అవార్డులు వచ్చాయి. రాబోయే రోజుల్లో మరింత పారదర్శకతతో పని చేస్తాం. ఇసుక, మద్యం పాలసీల

మిగతా 2లో..




# కచ్చితమైన పర్యవేక్షణ ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోందన్న అధికారులు, కేంద్ర ప్రభుత్వంతో పాటు పలు రాష్ట్రాలు కూడా గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థపై ఆరా తీశారని చెప్పారు.మరోవైపు నవంబర్ చివరి వారంలో ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు వారు పనిచేసే ప్రాంతంలోనే నివాసం ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.

సర్కారు ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. గ్రామ సచివాలయాల్లో పనిచేసే వారు సదరు గ్రామ పరిధిలో, అలాగే వార్డు సచివాలయాల్లో పనిచేసే సిబ్బంది మున్సిపాలిటీ లేదా కార్పొరేషన్ పరిధిలోనే నివాసం ఉండాల్సి ఉంటుంది. దీన్ని కచ్చితంగా అమలు చేయాలంటూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ నిబంధనలు అమలు అవుతున్నాయో లేదో తెలుసుకునేందుకు డివిజనల్, మండల స్థాయి అధికారులు సదరు గ్రామ, వార్డు సచివాలయాలు సందర్శించాలి. ఉద్యోగులు అక్కడే నివాసం ఉంటున్నారో లేదా అనే అంశాన్ని తరచుగా పరిశీలించాలని ప్రభుత్వం తాజా ఆదేశాల్లో పేర్కొంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పలు సంక్షేమ పథకాలు ప్రజలకు వందశాతం అందడం లేదన్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది.

# సమగ్ర ప్రతిపాదనలతో వస్తేనే చర్చలు

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేశాయి. తమ ఉద్యమాన్ని బలహీనం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డాయి. కాగా అంతకుముందు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ రైతులకు మెరుగైన పంట ధర లభించేలా చేస్తామని హామీ ఇచ్చారు. వేర్వేరు పథకాల ద్వారా వ్యవసాయ రంగంలో లోటుపాట్లు సరిదిద్దుతామని చెప్పారు. కోవిడ్ సమయంలో కూడా వ్యవసాయ రంగం ప్రభావితం కాలేదన్నారు. 8 నెలల వ్యవధిలో కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా కోటి మంది రైతులకు రూ.లక్ష కోట్ల మేర రుణ సదుపాయం అందించామని తెలుపుతూ దీనికి సహకరించిన బ్యాంకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటికే కొన్ని సంస్కరణలు చేపట్టామని, భవిష్యత్తులో మరిన్ని సంస్కరణలు తీసుకొస్తామని పేర్కొన్నారు.

# ఎస్సీ విద్యార్థులపై కేంద్రం వరాలు

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థులకు రూ.59 వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు అందించనున్నట్లు తెలిపింది. అందులో కేంద్ర ప్రభుత్వం వాటా 60 శాతంగా అంటే రూ.35,534 కోట్లుగా ఉండగా మిగిలిన వాటా రాష్ట్రాలదే బాధ్యత అని స్పష్టం చేసింది. డీటీహెచ్ సర్వీసుల మార్గదర్శకాలను సైతం సవరించింది. ఇక నుంచి 20 ఏళ్లకు ఒకసారి డీటీహెచ్ సర్వీస్ లైసెన్స్ ఉంటుందని, ప్రతి మూడు నెలలకోసారి లైసెన్స్ ఫీజు చెల్లించాలని వివరించింది. డీటీహెచ్ ఆపరేటర్ల మధ్య మౌలిక సదుపాయాల షేరింగ్‌కు అనుమతినిచ్చింది.

**రేపు పీఎం కిసాన్ నిధులు విడుదల**

నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో పలు విభాగాలను విలీనం చేసేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్ఎఫ్‌డీసీలో ఫిల్మ్ డివిజన్, డైరెక్టరేట్ ఆఫ్ ఫిల్మ్ ఫెస్టివల్, నేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా, చిల్డ్రన్స్ ఫిల్మ్ సొసైటీ విలీనాలను ఆమోదించింది. ఇదిలా వుండగా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి తదుపరి విడత నిధులను ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం విడుదల చేయనున్నారు. ఈ పథకం కింద రూ.9 కోట్లకు పైగా రైతుల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఆరు రాష్ట్రాల రైతులతో మాట్లాడనున్నారు. రైతుల సంక్షేమం కోసం తీసుకున్న కార్యక్రమాలను వివరించనున్నారు.

# మరింత పారదర్శకతతో పని చేస్తాం: డీజీపీ

(మొదటిపేజీ తరువాయి)

నేపథ్యంలో స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో ఏర్పాటు చేశాం. గత ఏడు నెలల్లో మద్యం అక్రమ రవాణాపై ఎస్ఈబీ ద్వారా 69,688 కేసులు నమోదవగా మొత్తం 1.94 లక్షల కేసులు ఎస్ఈబీలో నమోదు చేశారు' అని డీజీపీ తెలిపారు.

**వారం రోజుల్లోనే 16 వేల మందిని రక్షించాం**

'మహిళా భద్రతకు సంధించిన కార్యక్రమాలు కూడా చాలా చేపట్టాం. దిశ పోలీసు స్టేషన్ల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు దిశ పోలీసులకు ప్రత్యేక వాహనాలు, ప్రత్యేక టెక్నాలజీ, ఇన్వెస్టిగేషన్ సంబంధించిన మొబైల్స్ ఇచ్చాము. దిశకు అనుబంధంగా విశాఖ, విజయవాడ, తిరుపతి లలో ఫోరెన్సిక్ ల్యాబ్ లు ఏర్పాటు చేశాము. దిశ చట్టం వస్తే ఈ విధానం మొత్తం అత్యంత బలోపేతం అవుతుంది. దిశ యాప్ ఉన్న ఫోన్లు మూడు సార్లు షేక్ చేస్తే సమాచారం పోలీసులకు వెళుతుంది. ఏడు రోజుల్లో కేసుల విచారణ పూర్తవ్వాలి అనేది దిశ ఉద్దేశం. మహిళా భద్రతలో భాగంగా మహిళా మిత్ర అనేది ప్రారంభించాం. 25,298 మంది చిన్నపిల్లలను ఆపరేషన్ ముస్కాన్ ద్వారా సంరక్షించాము. 16,257 మంది పిల్లలను ఒక వారం రోజుల్లోనే సంరక్షించాం. స్పందన ప్రోగ్రామ్‌లో 21,827 కేసులు ఎఫ్ఐఆర్ చేశాం. జిల్లా ఎస్పీ, కమిషనర్, డీజీపీ కార్యాలయం, సీఎం కార్యాలయం వరకూ స్పందన వివరాలు చేరతాయి' అని డీజీపీ పేర్కొన్నారు.

**స్పందన ద్వారా వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు**

'52% మహిళలు స్పందన ద్వారా ఫిర్యాదులు చేశారు. రూల్ ఆఫ్ లా అనేది స్పందన ద్వారా సాధ్యం అయింది. ఏపీ పోలీస్ సేవా యాప్ ద్వారా 87 పోలీసు సేవలు నేరుగా ప్రజలకు ఇంటి వద్దనే అందుతాయి. ఎఫ్ఐఆర్ కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఎఫ్ఐఆర్ కోసం లంచం అడిగిన 6 కేసుల్లో పోలీసులను ఏసీబీ ట్రాప్‌లో పట్టుకున్నాం. ఈ రోజు వరకు 114581 ఎఫ్ఐఆర్‌లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. పోలీస్ సేవా యాప్‌ను సిటిజన్ సేవ యాప్‌గా కూడా చెప్పవచ్చు. 5234 మిస్సింగ్ కేసులు పోలీసు సేవా యాప్‌లో సెర్చ్ చేశారు. 4876 గుర్తెరుగని మృతదేహాల విషయంలో సెర్చ్ జరిగింది. 7654 అరెస్టుల సెర్చ్ జరిగింది. సెకండ్ హ్యాండ్ వెహికల్ మీద ఉన్న కేసుల విషయంలో 28,252 సెర్చ్‌లు జరిగాయి' అని గౌతమ్ సవాంగ్ తెలిపారు.

# కరోనా-2 కలకలం

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేకంగా పరీక్షించి, నిర్ధారించాల్సి ఉంది. బ్రిటన్ నుంచి సోమవారం రాత్రి ఢిల్లీకి వచ్చినవారిలో ఆరుగురికి, ఆదివారం రాత్రి కోల్‌కతాకు వచ్చినవారిలో ఇద్దరికి, మంగళవారం అహ్మదాబాద్ వచ్చినవారిలో నలుగురికి, పంజాబ్‌లోని అమృత్‌సర్‌కు సోమవారం వచ్చినవారిలో విమాన సిబ్బందిలోని ఒకరు సహా ఎనిమిది మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. వీరంతా లండన్ నుంచి ఎయిర్ ఇండియా విమానాల్లో నేరుగా ఆయా నగరాల విమానాశ్రయాలకు వచ్చారు. ఈ 20 మందిని ఇన్‌స్టిట్యూషనల్ క్వారంటైన్‌లోనే ప్రత్యేకంగా ఉంచి చికిత్స అందిస్తున్నారు. బ్రిటన్ నుంచి భారత్ వచ్చిన విమాన ప్రయాణికులకు విమానాశ్రయాల్లోనే కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎయిర్ ఇండియా విమానంలో లండన్ నుంచి ఢిల్లీకి సోమవారం రాత్రి వచ్చిన వారిలో ఐదుగురికి కరోనా సోకినట్లు తేలిందని ఒక అధికారి తెలిపారు. ఢిల్లీ నుంచి కనెక్టింగ్ ఫ్లైట్‌లో చెన్నై వెళ్లిన మరో వ్యక్తికి కూడా కోవిడ్ -19 పాజిటివ్‌గా నిర్ధారించారు. లండన్ నుంచి ఢిల్లీకి మంగళవారం ఉదయం వచ్చిన విమాన ప్రయాణికులకు పరీక్షలు నిర్వహించారు. బ్రిటన్‌లో కొత్త రకం కరోనా వైరస్ వ్యాప్తి చెందుతుండటంతో ఆ దేశం నుంచి విమానాల రాకపోకలపై భారత్ నిషేధం విధించిన విషయం తెలిసిందే.

**ముంబైకి 590 మంది**

బ్రిటన్ నుంచి మంగళవారం మూడు విమానాల్లో సుమారు 590 మంది ప్రయాణికులు ముంబై వచ్చారు. అయితే, ఈ ప్రయాణికుల్లో కరోనా లక్షణాలున్న వారెవరూ లేరని ఒక అధికారి తెలిపారు. ఆ 590 మందిలో ముంబైకి చెందినవారు 187 మంది, మహారాష్ట్రలోని ఇతర ప్రాంతాల వారు 167 మంది, ఇతర రాష్ట్రాలకు చెందినవారు 236 మంది ఉన్నారన్నారు. మహారాష్ట్ర వారిని క్వారంటైన్‌కు, ఇతర రాష్ట్రాల వారిని వారివారి రాష్ట్రాలకు పంపించామన్నారు. గత రెండు వారాల్లో బ్రిటన్ నుంచి కర్ణాటకకు సుమారు 500 మంది వచ్చారని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సుధాకర్ తెలిపారు. బ్రిటన్ నుంచి సోమవారం కోల్‌కతా వచ్చిన వారిలో ఇద్దరికి పాజిటివ్‌గా తేలిందని పశ్చిమబెంగాల్ అధికారులు వెల్లడించారు. లండన్ నుంచి 222 మంది ప్రయాణికులతో ఒక విమానం ఆదివారం రాత్రి కోల్‌కతా వచ్చిందని తెలిపారు. వారిలో గత మూడు రోజుల్లో కోవిడ్ పరీక్ష చేయించుకున్నట్లుగా నిర్ధారించే రిపోర్ట్ 25 మంది వద్ద లేవన్నారు. వారిని క్వారంటైన్ కేంద్రానికి తరలించి ఆర్టీపీసీఆర్ పరీక్ష నిర్వహించామని, ఆ 25 మందిలో ఇద్దరికి పాజిటివ్‌గా తేలిందని వివరించారు. యూకే నుంచి పంజాబ్‌లోని అమృతసర్‌కు 250 మంది ప్రయాణికులు, 22 మంది సిబ్బందితో సోమవారం అర్ధరాత్రి వచ్చిన ఎయిర్ ఇండియా విమానంలోని ప్రయాణికుల్లో ఏడుగురికి, సిబ్బందిలో ఒకరికి కరోనా సోకిందని రాష్ట్ర అధికారులు తెలిపారు. లండన్ నుంచి గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు మంగళవారం వచ్చిన విమాన ప్రయాణీకుల్లో నలుగురికి కరోనా సోకినట్లు గుజరాత్ అధికారులు మంగళవారం తెలిపారు.

**6 నెలల తర్వాత తగ్గిన కొత్త కేసులు**

దేశంలో కోవిడ్ మహమ్మారి ప్రబలిన 6 నెలల తర్వాత మొట్ట మొదటిసారిగా కొత్త కేసులు 20 వేల దిగువన నమోదయ్యాయి. అదేవిధంగా, యాక్టివ్ కేసులు 3 లక్షల లోపునకు పడిపోయాయని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. ఒక్క రోజులో కొత్తగా 19,556 కోవిడ్ కేసులు నమోదు కావడంతో మొత్తం కేసులు 1,00,75,116కు చేరుకున్నట్లు వివరించింది. 24 గంటల్లో మరో 301 మంది కోవిడ్ బాధితులు మరణించడంతో మృతుల సంఖ్య 1,46,111కు చేరిందని తెలిపింది. కోవిడ్ బారిన పడి ఇప్పటి వరకు 96,36,487 మంది కోలుకోవడంతో రికవరీ రేటు 95.65%గా, మరణాల రేటు 1.45%గా ఉంది. దేశంలో కరోనా యాక్టివ్ కేసులు 2,92,518 కాగా మొత్తం కేసుల్లో ఇది 2.90% అని కేంద్రం వెల్లడించింది. జూలై 12న 2.92 లక్షలుగా నమోదైన అనంతరం మంగళవారం తిరిగి యాక్టివ్ కేసులు 2.92 లక్షలకు చేరాయని ఆరోగ్య శాఖ తెలిపింది. 24 గంటల వ్యవధిలో మొత్తం యాక్టివ్ కేసుల క్షీణత 11,121గా నమోదయిందని పేర్కొంది. ప్రస్తుతం ప్రతి పదిలక్షల జనాభాకు యాక్టివ్ కేసుల పరంగా చూస్తే భారత్‌లో 219 కేసులే ఉన్నాయంది.

**ఆందోళన వద్దు..**

బ్రిటన్‌లో గుర్తించిన కొత్త తరహా కరోనా వైరస్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్రం పేర్కొంది. భారత్‌లోని వైరస్‌లో ఇప్పటివరకు అలాంటి ఉత్పరివర్తనం కనిపించలేదని తెలిపింది. అలాగే, ఆ వైరస్ వేరియంట్‌తో ప్రస్తుత టీకా ప్రయోగాలపై ఎలాంటి ప్రభావం ఉండబోదని నీతి ఆయోగ్(హెల్త్) సభ్యుడు డాక్టర్ వీకే పాల్ పేర్కొన్నారు. 'ఇప్పటి వరకు అందిన సమాచారంతో మేం జరిపిన అధ్యయనం మేరకు కొత్త రకం వైరస్‌పై అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ వైరస్ వేగంగా వ్యాప్తి చెందే ప్రమాదమున్నందున మరింత జాగ్రత్తగా ఉండాలి. మాస్క్, భౌతిక దూరం, చేతుల పరిశుభ్రత తదితర జాగ్రత్తలు పాటించాలి' అన్నారు. కోవిడ్ చికిత్స విధానంలో మార్పులేవీ ఉండవని స్పష్టం చేశారు. ఈ కొత్త వైరస్‌ను సూపర్ స్ప్రెడర్‌గా భావించవచ్చని, దీనితో మరణాల రేటు పెరగదని తెలిపారు.

**తాజా మార్గదర్శకాలు**

కొత్త వైరస్ ముప్పు నేపథ్యంలో తాజా మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 23 వరకు యూకేలో పర్యటించిన ప్రయాణీకులంతా పాటించాల్సిన నిబంధనలను అందులో పేర్కొంది. యూకే నుంచి వచ్చే ప్రయాణీకులంతా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేసుకోవాలని, పాజిటివ్ తేలిన వారిని ఇన్‌స్టిట్యూషనల్ క్వారంటైన్ కేంద్రంలో ప్రత్యేకంగా ఉంచాలని పేర్కొంది. నాలుగు వారాల్లో యూకే నుంచి వచ్చిన విమానాలు, అందులోని ప్రయాణీకులు, సిబ్బంది వివరాలను బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ అధికారులు రాష్ట్రాలకు, ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వేలెన్స్ ప్రోగ్రామ్ అధికారులకు ఇవ్వాలని, యూకే నుంచి వచ్చిన ప్రయాణీకులంతా 14 రోజుల ట్రావెల్ హిస్టరీని సంబంధిత రాష్ట్రాలకు అందించాలని పేర్కొంది.

**తైవాన్‌లో 253 రోజుల తర్వాత తొలి కేసు**

తైపీ: దాదాపు 253 రోజుల తర్వాత తైవాన్‌లో స్థానికంగా ఓ మహిళ(30)కు కోవిడ్ సోకినట్టు గుర్తించారు. న్యూజిలాండ్‌కి చెందిన ఓ మిత్రుడి ద్వారా ఆమెకు కోవిడ్ సోకినట్టు తేలింది. బాధిత మహిళతో కలిసిన మరో 100 మందికి కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఆ దేశ ఆరోగ్య మంత్రి తెలిపారు.

# ప్రజలు మార్పు తీసుకురావాలి: కమల్

## తిరువణ్ణామలైలో చిన్నారుల కళలను పరిశీలిస్తున్న కమల్‌హాసన్



**వేలూరు, డిసెంబర్ 23 (ప్రజా పాలన) :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు మార్పును తీసుకురావాలని సినీ నటుడు, మక్కల్ నీది మయం పార్టీ వ్యవస్థాపకుడు కమల్‌హాసన్ తెలిపారు. మంగళవారం తిరువణ్ణామలై జిల్లాలో కమల్‌హాసన్ ప్రచారం చేసేందుకు అనుమతి ఇవ్వకపోవడంతో నాలుగు ప్రాంతాల్లో ప్రజలను ఆయన సందర్శించారు. ప్రజలకు అభివాదం మాత్రం చేస్తూ ఎటువంటి ప్రచారం చేయకుండా వెళ్లారు. అనంతరం ప్రయివేటు కల్యాణ మండపంలో ఆయన అభిమానులు, కార్యకర్తలతో చర్చించారు. రాజకీయల్లో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. మక్కల్ నీది మయం అధికారానికి వచ్చిన వెంటనే సెయ్యారులో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటామని, నిరుపేదలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. తిరువణ్ణామలై జిల్లాలో అధికంగా గ్రామీణ కళాకారులున్నారని, వారి కష్టాలు తనకు తెలుసునన్నారు. అధికారంలోకి వస్తే కుటుంబం కోసం ఇళ్లల్లో శ్రమిస్తున్న గృహిణులకు ప్రత్యేకంగా జీతాలు ఇస్తామని ప్రకటించారు.

# వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు





**తిరుమల, డిసెంబర్ 24 (ప్రజాపాలన) :** డిసెంబర్ 25వ తేదీ శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారి వైకుంఠ దర్శనం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మేరకు బుధవారం తిరుమల వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై టీటీడీ ఈవో జవహర్ రెడ్డి, అదనపు ఈవో ధర్మారెడ్డి తనిఖీలు నిర్వహించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్, శ్రీవారి ఆలయం, భక్తులు భౌతిక దూరం వంటి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో జవహర్ రెడ్డి మాట్లాడుతూ.. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ముందస్తుగా ఆన్‌లైన్ ద్వారా ఇరవై వేల టిక్కెట్లు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు ఆఫ్‌లైన్‌లో రేపటి నుంచి స్థానిక భక్తుల కోసం పది వేల టిక్కెట్లు విడుదల చేశామన్నారు. టిక్కెట్లు కలిగిన భక్తులు మాత్రమే తిరుమల దర్శనానికి రావాలని టీటీడీ ఈవో సూచించారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పరిమిత సంఖ్యలోనే స్వామి వారి దర్శనానికి భక్తులకు అనుమతిస్తున్నామన్నారు. డిసెంబరు 25వ తేదీ నుంచి జనవరి 3వ తేదీ వరకూ రోజుకు ముప్పై వేల మంది భక్తులకు మాత్రమే దర్శనం కల్పిస్తామన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజు మూడు వేల నుంచి నాలుగు వేల మంది వీఐపీలు ఉదయం 4 గంటల నుంచి వీఐపీ భక్తులకు, 8 గంటల నుంచి సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం ప్రారంభిస్తామని తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సర్వదర్శనం భక్తులకు స్వామి వారి దర్శనం కల్పిస్తామని వెల్లడించారు. పది రోజుల పాటు టిక్కెట్లు లేని భక్తులు కొండకు రావద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇందుకు టీటీడీ భక్తులు సహకరించాలని కోరుతున్నట్లు టీటీడీ ఈవో జవహర్ రెడ్డి పేర్కొన్నారు.

# జనవరి 9న అమ్మఒడి అందజేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ఉత్తర్వులను ప్రతి స్కూల్ యాజమాన్యం పాటించాల్సిం దేనని స్పష్టం చేశారు. అమ్మ ఒడి డబ్బులను ఫీజులకు ముడిపెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. గతేడాది ఫీజు 70శాతం మాత్రమే తీసుకోవాలన్నారు. అమ్మ ఒడి డబ్బును ఫీజులతో ముడి పెట్టటం ఆక్షేపణీయమని, ఇలాంటి పని ఏ స్కూల్ యాజమాన్యం చేసినా ఒప్పుకునేది లేదని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.

# అనంతపురంలో దారుణం

## స్నేహితులతో కలిసి యువతిని హత్య చేసిన ప్రియుడు!



**అనంతపురం, డిసెంబర్ 23 (ప్రజాపాలన) :** జిల్లాలోని ధర్మవరం మండలంలో దారుణం చోటు చేసుకుంది. స్నేహితులతో కలిసి ప్రియురాలిని దారుణంగా హత్య చేశాడో యువకుడు. అనంతరం మృతదేహంపై పెట్రోలు పోసి నిప్పంటించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మవరానికి చెందిన స్నేహలత స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) కాంట్రాక్టు ఉద్యోగిని. యథావిధిగానే మంగళవారం ఉదయం బ్యాంక్‌కు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదు. దీంతో స్నేహలత తల్లిదండ్రులు అనంతపురం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా, బుధవారం తెల్లవారుజామున ధర్మవరం మండలం బడన్నపల్లి వద్ద స్నేహలత మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. రాజేష్, కార్తీక్ అనే యువకులే తమ కుమార్తెను హత్య చేశారని స్నేహలత తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. చాలా కాలంగా ఈ ఇద్దరు ప్రేమ పేరుతో తమ కూతురిని వేధించారని పోలీసులుకు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న ధర్మవరం పోలీసులు.. సమగ్ర విచారణ చేపట్టారు.

# టీడీపీకి రైతులు అంటే అమరావతి రైతులేనా?: కన్నబాబు

**కాకినాడ, డిసెంబర్ 23 (ప్రజాపాలన) :** టీడీపీకి రైతులు అంటే అమరావతి రైతులే కనిపిస్తున్నారా? అంటూ మంత్రి కన్నబాబు ప్రశ్నించారు. మీడియాతో మంత్రి మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇవ్వలేదని విమర్శించారు. 'నివార్ తుపాన్ నష్టాన్ని ఈ నెల 29న రైతులకు అందిస్తున్నాం. రేపు సాయంత్రం వరకు రైతులకు నష్టపరిహారం నమోదుకు అవకాశం. 12 లక్షలకుపైగా ఎకరాల్లో నివార్ తుపాన్ నష్టం వచ్చింది. 8.34 లక్షల రైతులకి రూ.646 కోట్ల పంట నష్టం నిధులు ఇస్తున్నాం. ఈ సీజన్‌లో వెయ్యి కోట్ల పంట నష్టం నిధులు రైతులకు ఇస్తున్నాం. లక్షా 15 వేల క్వింటాళ్ల విత్తనాలు కూడా రైతులకు ఇస్తున్నాం. ఈ క్రాప్‌లో నమోదైన రైతులకు నష్టపరిహారం ఇస్తున్నాం. వచ్చే సంవత్సరం నుంచి ప్రభుత్వ బీమా సంస్థ ఏర్పాటు చేసి రైతులకు పరిహారం ఇస్తాం' అని మంత్రి స్పష్టం చేశారు.

## విద్యార్థులు శాంతి సహనం అలవర్చుకోవాలి: ప్రసాద్




**వేటపాలెం, ప్రజాపాలన:** విద్యార్థులు చిన్ననాటి నుంచే శాంతి, సహనం అలవర్చుకోవాలని బిబిహెచ్ రిటైర్డ్ హెడ్ మాస్టర్ పింజల ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని శ్రీ అనుజ్ఞ హై స్కూల్ లో సెమి క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఏర్పటు చేసిన కార్యక్రమంలో ప్రత్యేక అతిదిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం శ్రీ వివేక స్కూల్ కరస్పాండెంట్ వి సుబ్బారావు మాట్లాడుతూ అన్ని మతాల సారం శాంతి యుత జీవనం సాహించడమే అన్నారు. ఈ కార్యక్రమంలో అనుజ్ఞ హెడ్ మాస్టర్ పాటిబండ్ల కృష్ణారావు, సిఇఓ వి మురళీకృష్ణ, వి రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు సీపీఐ పరామర్శ

**అవనిగడ్డ (ప్రజాపాలన) :** ఆత్మహత్యకు పాల్పడ్డ ప్రతి కౌలు రైతు కుటుంబానికి రూ 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, పంటలు దెబ్బతిని మనస్థాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడ్డ ప్రతి కౌలు రైతు కుటుంబానికి రూ 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం అవనిగడ్డ మండలంలో ఆత్మహత్యకు పాల్పడ్డ కౌలు రైతుల కుటుంబాలను బృందం పరవశించింది తొలుత మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన కౌలురైతు ముళ్లపూడి వెంకట కృష్ణయ్య కుటుంబం వద్దకు వెళ్లి ఆయన కుమారుడు నాగ వెంకట ప్రసాద్ భార్య కృష్ణ కుమారులను పరామర్శించారు అనంతరం గ్రామంలో ఆత్మహత్యకు పాల్పడ్డ కౌలురైతు ఓలేటి ఆదిశేషు కుటుంబాన్ని కూడా పరామర్శించి ఆయన కుమారులు వెంకట శివ





నాగ వెంకట వీరాంజనేయులు లను ఆదిశేషు భార్యను ఓదార్చారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తూ జిల్లాలో ఇప్పటికీ పదిమంది కౌలు రైతులు ఆత్మహత్యకు పాల్పడగా ఒక అవనిగడ్డ నియోజకవర్గంలోని నలుగురు కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు అన్నారు అయినప్పటికీ ప్రభుత్వానికి ఏమాత్రం స్పందన లేదని గ్రామాల్లో 60 శాతం 70 శాతం వరకు కు కౌలు రైతులే సాగు చేస్తున్నారన్నారు నష్టపోతున్నది కూడా ఎక్కువ కౌలురైతు లేదని నష్టపరిహారం మాత్రం భూ యజమానులకు మాత్రమే చెందుతుందన్నారు రాష్ట్రంలో ఇరవై ఐదు లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని వారందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి నేరుగా వారి ఖాతాలోనే నష్ట పరిహారం జమ చేయాలని సూచించారు అదేవిధంగా రంగు మారిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేయాలని కోరారు ప్రధానమంత్రి ఈనెల 25వ తేదీన ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం కింద డబ్బులు వేస్తామని ప్రకటించారని కానీ ఏ ప్రభుత్వం రైతులకు మాత్రం భరోసా ఇవ్వలేకపోతున్నారు ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు ఇప్పటివరకు జిల్లాలో ఉన్న ఇరువురు మంత్రులు పలకరించ కపోగా అవనిగడ్డ శాసనసభ్యులు కూడా బాధిత కుటుంబాలను పరామర్శించి క పోవడం విచారకరమన్నారు అందువల్ల కౌలు రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య మంత్రిని కలిసి చెప్పనున్నట్లు తెలిపారు లేనిపక్షంలో అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని కౌలు రైతుల సమస్యలపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించి ఉంటామని అవసరమైతే ప్రభుత్వంపై సిడి తెచ్చేందుకు ఉద్యమం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కినేని వనజ పార్టీ నాయకులు వక్కలగడ్డ బోస్ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ చట్టాలను రద్దు చెయ్యాలి

### తెలుగుదేశం నాయకులు. డా.అరవింద బాబు

### వామపక్షాల తో కలసి నిరసన ర్యాలీ



**నరసరావుపేట, ప్రజపాలన :** నరసరావుపేట :వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలంటూ వామపక్ష మరియు టిడిపి నిరసన ర్యాలీ-ర్యాలీలో పాల్గొన్న నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు, రైతులు, సిపిఎం,సిపిఐ,సిఐటియుసి మరియు టీడీపి శ్రేణులు- రైతు దినోత్సవం గురించి మాట్లాడే అర్హత జగన్ సర్కార్?కు లేదు - రాష్ట్రంలో



ఉంది రైతు దగా ప్రభుత్వం - ఇన్ పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం - టీడీపీ ప్రభుత్వం హెక్టారుకు అందించిన రూ.20 వేల ఇన్?పుట్ సబ్సిడీని రూ.16 వేలకు తగ్గించారు..ఇది రివర్స్ పాలన కాదా..?- పోలవరం ఎత్తు తగ్గించి ప్రాజెక్టు అర్థం,పరమార్థం మార్చి వేశారు - రైతు ఆత్మహత్యలలో రాష్ట్రాన్ని దేశంలో మూడో స్థానంలో నిలి పారు - వ్యవసాయ చట్టాలు కార్పొరేట్ సంస్థలు మేలు కోసమే-ఆందోళనలు చేస్తున్న రైతులను ఎందుకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

# సమావేశానికి రాని వారి పేర్లు జాబితా నుండి తీసేయండి : కోడూరు తహశీల్దార్ లతీఫ్ పాషా

కోడూరు (ప్రజాపాలన) కోడూరు లో ఏర్పాటుచేసిన నివేశన స్థలాల లబ్ధిదారుల ర్యాలీకి రాని వారిపై అసహనం వ్యక్తం చేస్తూ నివేశన స్థలాల జాబితాలో నుండి రాని వారి పేర్లను తొలగించాలని విఆర్వో లకు సూచించారు. కోడూరు మండలం స్థానిక తాసిల్దారు వారి కార్యాలయం వద్ద నుండి కోడూరు ప్రధాన సెంటర్ వరకు నివేశన స్థలాల లబ్ధిదారులతో నిర్వహించ దలచిన ర్యాలీ కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోడూరు తాసిల్దార్ వారి కార్యాలయం ప్రాంగణంలో ముందుగా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో కోడూరు మండల తాసిల్దార్ ఎస్కే లతీఫ్ పాష మాట్లాడుతూ ముందుగా ఏ గ్రామం నుండి ఎంతమంది నివేశన స్థలాల లబ్ధిదారులు పాల్గొన్నారు అనే వి ష య ా ని ్న పరిశీలిస్తూ...సమావేశానికి వచ్చిన వారిని తమ చేతులు పైకి లేపమని వారి సంఖ్య లెక్కిస్తూ రాని వారి పట్ల అసహనంతో సంచలన ప్రకటన చేశారు. డిసెంబర్ 25న మంజూరు చేయనున్న నివేశన స్థలాల లబ్ధిదారులతో నిర్వహిస్తున్న ర్యాలీ కార్యక్రమానికి రాని వారికి ఇళ్ల స్థలాలు ఉన్నాయని అందువల్లే వారు ఈ సమావేశానికి రాలేదని వారికి నివేశన స్థలాలు రద్దు చేయమంటూ సమావేశంలో సంబంధిత వీఆర్వోలకు సూచించారు. మండలంలోని దూర ప్రాంత గ్రామాల నుండి మహిళలు వచ్చారని మండలంలోని వారు ఎందుకు రాలేదని వీఆర్వోలను నిలదీశారు. రాని వాళ్లకు ఇళ్ళు ఉన్నాయని ఆయన అన్నారు. కోడూరు లో 335 మందికి స్థలాలు కేటాయిస్తే 18 మంది మాత్రమే సమావేశానికి రావడం ఏంటి అని మండిపడ్డారు ర్యాలీకి రాని వారిని నివేశన స్థలాల జాబితా నుండి తొలగించాలని వి అర్ వో లతో అన్నారు. తాసిల్దారు వారి ప్రకటనతో సమావేశానికి రాని కోడూరు మండలంలోని లబ్ధిదారులకు ఇప్పుడు నిజంగా స్థలాలు వస్తాయా రావా అని రాని లబ్ధిదారులకు వారితో పాటు సామాన్య ప్రజలకు కూడా పలు ఊహాగానాలకు దారితీస్తూ పెద్ద చర్చకు తెర లేపింది.

## శ్రీ కనక నాగవరపమ్మ వారికీ వెండి కానుకల బహుకరణ



**వేటపాలెం, ప్రజాపాలన :** వేటపాలెం మండల పరిధిలోని రామన్నపేట పంచాయతీ శివారులో వేంచేసి ఉన్న శ్రీ కనక నాగవరపమ్మ దేవస్థానంలో దేశాయిపేట గ్రామస్తులు గుంటూరు నాగరాజు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు బోర్డు చైర్మన్ భానుమూర్తి మాట్లాడు తూ నాగరాజు వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి వెండి ముక్కుపుడక, వెండి బొట్టు బిల్లా కానుకగా బహూకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త బండ్ల బాబు, గుంటూరు శ్రీనివాస్, సజ్జ మురళి, ప్రవీణ్ మరియు వారి యొక్క కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# కోటప్పకొండ స్కూల్‌లో అభివృద్ధి కార్యక్రమాలు








**నరసరావుపేట. ప్రజాపాలన :** కోటప్పకొండ జడ్పీహై స్కూల్‌లో రోటరీ క్లబ్ నరసరావుపేట వారి ఆధ్వర్యంలో సుమారు 8 లక్షల వ్యయంతో బాలుర టాయిలెట్స్ బ్లాక్, 140 బెంచీలు బహుకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,రోటరీక్లబ్ పాల్గొన్నారు.

# అవనిగడ్డలో ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ నివేశన స్థలాల లబ్ధిదారుల ర్యాలీ






**అవనిగడ్డ (ప్రజాపాలన) :** రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు పథకం లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి నివేశన స్థలాలు మంజూరు చేస్తున్న నేపథ్యాన్ని పురస్కరించుకొని అవనిగడ్డ తాసిల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వైఎస్ఆర్ విగ్రహం వరకు నివేశన స్థలాల లబ్ధిదారులతో ర్యాలీ నిర్వహించి నివాసాలు లేని నిరాశ్రయులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీలో భాగంగా నిరాశ్రయులైన వారికి నివేశన స్థలాలు ఇళ్ల నిర్మాణాలు చేయించి ఆదుకుంటానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఈ నెల 25న నివేశన స్థలాలు మంజూరు చేస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ లబ్ధిదారులు రెవెన్యూ అధికారులు వై ఎస్ ఆర్ సి పి పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మార్కెట్ యార్డ్ చైర్మన్ కడవకల్లు నరసింహారావు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

-కోడూరులో నివేశన స్థలాల లబ్ధిదారుల ర్యాలీ. ఈ నెల 25న రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మంజూరు చేయనున్న నివేశన స్థలాల లబ్ధిదారులతో రెవెన్యూ అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పాల్గొన్నారు. దేశ చరిత్రలో రాష్ట్ర చరిత్రలో ఇంత పెద్ద స్థాయిలో స్థలాలు ఇవ్వడం అనేది ఎన్నడు జరగలేదని ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇచ్చిన మాట ప్రకారం నివేశన స్థలాలు మంజూరు చేయడం జగన్మోహన్ రెడ్డి ఘనతకు ఒక నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల తాసిల్దార్ ఎస్కే లతీఫ్ పాషా, ఎంపీడీవో సుధా ప్రవీణ్, కోడూరు మండల ఈ ఓ పి ఆర్ డి యలవర్తి సుబ్రహ్మణ్యం, సచివాలయం సిబ్బంది స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు..


అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం
Ambedkar Rajaneethi Movement (ARM)
www.ambedkarrajaneethi.com

బహుజనుల కోసం డిమాండ్లు

1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.
ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి.
సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.

ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.

ఆహ్వానం

అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.

జై భీం, జై ఫూలే, జై బహుజన

సెంట్రల్ వర్కింగ్ కమిటీ
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 24 డిసెంబరు 2020

# సాగు చట్టాలు రైతు శ్రేయస్సుకే

పెద్ద పెద్ద సంస్థలు, కార్పొరేట్లు వ్యవసాయ రంగంలో ప్రవేశిస్తే రైతులకు నష్టం జరుగుతుందన్న అపోహ బాగా ప్రచారంలో ఉంది. కానీ నేడు వ్యవసాయంలో పెద్ద ఎత్తున పెట్టుబడుల అవసరం ఉంది. ముఖ్యంగా పోస్ట్ హార్వెస్ట్ సౌకర్యాల కల్పనలోను, గిడ్డంగుల నిర్మాణంలోను, వ్యవసాయ వస్తువుల ప్రాసెసింగ్ చేసి వాటి విలువ పెంచడానికి ఈ పెట్టుబడులు అవసరం. పెద్ద వ్యాపార సంస్థలను నియంత్రించే విధానం ఏదైనా ఆలోచించుకోవాలే తప్ప, వాటి ప్రవేయం అసలే వద్దు అనుకున్నట్టయితే, ప్రపంచ మార్కెట్లో పోటీవరంగా మనం పూర్తిగా నష్టపోతాం. వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ రైతులు దేశ రాజధాని ఢిల్లీపై ప్రకటించిన ముట్టడి కొనసాగుతోంది. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాలను కొంతవరకు సవరించడానికి సుముఖత చూపించినప్పటికీ, రైతు నాయకులు మాత్రం చట్టాలను పూర్తిగా ఉపసంహరించుకునేంతవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. నూతన వ్యవసాయ చట్టాలను గురించి మాట్లాడేటప్పుడు మూడు ప్రధానమైన అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది: ఈ చట్టాలను చేసేముందు కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించిందా? ఈ చట్టాలు చేసే అధికారాలు కేంద్ర ప్రభుత్వానికి ఉన్నాయా? వాటి అమలు వల్ల రైతులకు లాభమా, నష్టమా? మొదటి అంశానికి వస్తే-, ఈ చట్టాలు చేసే ముందు కేంద్రప్రభుత్వం రాష్ట్రాలను సంప్రదించలేదు అనటం సరికాదు. ఈ అంశం గత పదేళ్ళుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నలుగుతూనే ఉంది. ఒక నమూనా వ్యవసాయ సంస్కరణల చట్టాన్ని తయారు చేసి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక దశాబ్దం కిందట పంపింది. నేడు కేంద్రం చేసిన ప్రధాన చట్టాలైన మార్కెట్ యార్డుల చట్టం, ఒప్పంద వ్యవసాయ చట్టంలోని ప్రధాన అంశాలన్నీ నమూనా వ్యవసాయ సంస్కరణలలో భాగమే. దీనికి అనుగుణంగా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే సవరణలను అమలు చేశాయి. మరికొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేయలేదు. దీనిని దృష్టిలో పెట్టుకుని కేంద్రస్థాయిలో ఇప్పుడు ప్రభుత్వం సమగ్రంగా ఈ చట్టాలు తీసుకునివచ్చింది.

రెండవ అంశం,- ఈ చట్టాలు చేసే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉన్నదా అనేది. రాజ్యాంగానుసారం వ్యవసాయం రాష్ట్రప్రభుత్వాలకు సంబంధించిన అంశం. కానీ వ్యాపారం, వాణిజ్యం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా వంటి అంశాలు కేంద్రప్రభుత్వ ఖాతాలోకి, ఉమ్మడి జాబితాలోకి వస్తాయి. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రప్రభుత్వం తన అధికారాలను ఉపయోగించుకుని ఈ చట్టాలను చేసింది. ఇక వీటి అమలు వల్ల రైతులకు లాభమా నష్టమా అన్నది పరిశీలిద్దాం. ఈ మూడు చట్టాలలో ఎటువంటి వివాదమూ లేని చట్టం నిత్యావసర వస్తువుల చట్టానికి చేసిన సవరణ. ఇది పూర్తిగా కేంద్రప్రభుత్వ పరిధిలో ఉన్న చట్టం. నిత్యావసర వస్తువుల కొరత ఎక్కువగా ఉన్న సమయంలో వ్యాపారస్థులు పెద్దపెట్టున వాటిని దాచిపెట్టడానికి వీలు లేకుండా ఎంత పరిమాణాల్లో నిల్వ చేసుకోవచ్చో అది నిర్దేశిస్తోంది. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల విషయంలో ఎటువంటి కొరతలు లేవు. పైగా వ్యవసాయ వస్తువులను ప్రాసెసింగ్ చేసే సంస్థలు పెద్దస్థాయిలోనే నిల్వలు ఉంచుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని ఆంక్షలను ఎత్తివేస్తూ, కేవలం విపరీతంగా వ్యవసాయ వస్తువుల ధరలు పెరిగినప్పుడు మాత్రమే అవి అమలులోకి వచ్చే విధంగా చట్టాన్ని సవరించారు. ఈ చట్ట సవరణ వల్ల రైతులకు జరిగే నష్టం ఏమీ లేదు. మిగిలిన చట్టాలతో పాటు దీనిని కలపకుండా ఉంటే అసలు ఎటువంటి అభ్యంతరాలు వచ్చి ఉండేవి కావు. ఈ నాడు రైతుల తరపు నుంచి వస్తున్న డిమాండ్లలో ఇది ప్రధానమైన అంశం కూడా కాదు. ఇక రెండవది ఒప్పంద వ్యవసాయం చట్టం. పెద్ద పెద్ద సంస్థలు కార్పొరేట్లు వ్యవసాయరంగంలో ప్రవేశిస్తే రైతులకు నష్టం జరుగుతుందన్న అపోహ బాగా ప్రచారంలో ఉంది. కానీ ఈనాడు వ్యవసాయంలో పెద్దఎత్తున పెట్టుబడుల అవసరం ఎంతో ఉంది. ముఖ్యంగా కోతల అనంతర సౌకర్యాల కల్పనలోను, గిడ్డంగుల నిర్మాణంలోను, వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి వాటి విలువ పెంచడానికి ఈ పెట్టుబడులు అవసరం. అవి రావటానికి ఒక న్యాయపరమైన విధి విధానాలు కూడా అవసరం. అలాంటి విధానాలు లేనిపక్షంలో ఈ పెట్టుబడులు వచ్చే అవకాశాలు చాలా తక్కువ. ఏ రకంగా చూసినా ఒప్పంద వ్యవసాయ చట్టం రైతుకు మేలే చేస్తుంది. పెద్ద వ్యాపారసంస్థలను నియంత్రించే విధానం ఏదైనా ఆలోచించుకోవాలే తప్ప, అసలు వాటి ప్రమేయమే వద్దు అనుకుంటే, ప్రపంచ మార్కెట్లో పోటీపరంగా మనం పూర్తిగా నష్టపోతాం. ఈ ఒప్పంద వ్యవసాయ చట్టాన్ని అమలు జరపటానికి రాష్ట్రప్రభుత్వాల చొరవ, మద్దతు చాలా అవసరం. కేంద్రప్రభుత్వం ఈ చట్టం చేసినా, చివరికి దీన్ని అమలు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వాలే. అందుకని ఈ చట్టాన్ని రాష్ట్రాలతో సంప్రదించి వారి స్థాయిలోనే చేసేటట్టుగా ఒప్పించగలిగి ఉంటే ఫలితం మెరుగ్గా ఉండే అవకాశం ఉంది. అన్నిటి కన్నా వివాదాస్పదమైనదీ, నేడు పంజాబ్ హర్యానా రాష్ట్రాల రైతుల ఉద్యమానికి కారణభూతమైనదీ - వ్యవసాయ మార్కెట్‌యార్డుల చట్టం. ఈ చట్టాన్ని అనుసరించి వ్యవసాయ ఉత్పత్తులను కేవలం మార్కెట్‌యార్డులోనే కొనాలి. బయట కొంటే మార్కెట్‌యార్డు చెక్‌పోస్టులలో ఫీజులు చెల్లించాల్సిన విధానం అమలులో ఉంది. కేంద్రప్రభుత్వం కొత్త చట్టంతో ఈ విధానాన్ని సవరించింది. వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌యార్డు లోనే గాక, బయట కూడా ఎవరైనా మార్కెట్ ఫీజు చెల్లించకుండానే కొనవచ్చు. చాలా రాష్ట్రాలలో మార్కెట్‌యార్డులు అంత బలంగా లేవు కాబట్టి ఈ చట్ట సవరణకు వ్యతిరేకత రాలేదు. పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో మాత్రం మార్కెట్‌యార్డుల వ్యవస్థ చాలా బలంగా ఉంది. ఉండటమే కాదు, కేంద్రప్రభుత్వం తన ప్రజా పంపిణీ వ్యవస్థకు కావాల్సిన గోధుమలు, బియ్యం ఈ మార్కెట్‌యార్డులలోనే కనీస మద్దతు ధరను చెల్లించి కొనుగోలు చేస్తున్నది. ఇక్కడ మార్కెట్‌యార్డులలోకి వచ్చే గోధుమ బియ్యంలో 90శాతం కేంద్రప్రభుత్వమే కనీస మద్దతు ధర చెల్లించి సేకరిస్తోంది. నిజానికి ఈ రోజు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏడు మిలియన్ టన్నుల గోధుమలను, పదిహేను మిలియన్ టన్నుల బియ్యాన్ని అవసరానికి మించి సేకరించింది. అవి అలాగే మురిగిపోతున్నాయి. కేంద్రప్రభుత్వం భవిష్యత్తులో తాము పండించిన గోధుమలు, బియ్యాన్ని కనీస మద్దతు ధర ఇచ్చి పూర్తిస్థాయిలో సేకరించదేమో అన్న భయం పంజాబ్ హర్యానా ప్రాంత రైతుల్లో ఉన్నది. ఆ భయమే నేటి ఈ ఉద్యమానికి కారణం. వాస్తవానికి రైతుల భయానికి, వ్యవసాయ సంస్కరణల చట్టానికి సంబంధం లేదు. ధాన్యం సేకరణకు రాష్ట్రాల వారీగా కోటా విధిస్తే ఈ చట్ట సవరణలు లేకున్నా రైతులకు సమస్య వస్తుంది. మార్కెట్‌యార్డుల చట్ట సవరణ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుకు పరిధి విస్తృతమవుతుంది. దీనివల్ల రైతులకు మేలు జరుగుతుంది కానీ నష్టం జరగదు. ముందుగా పంజాబ్, హర్యానా రాష్ట్రాల రైతుల్లో పేరుకున్న భయానికి, సంశయాలకు నివృత్తి అవసరం. ఏ ప్రభుత్వం అయినా అవసరం లేని ధాన్యాన్ని పెద్దఎత్తున కనీస మద్దతు ధర ఇచ్చి సేకరించలేదు. పెద్ద మొత్తంలో వరి, గోధుమలను పండించడం వల్ల ఈ రాష్ట్రాలలో భూగర్భ జలాలు కూడా అడుగంటుతున్నాయి. అక్కడి రైతులు పప్పు దినుసులను, నూనెగింజలను ఎక్కువ మొత్తంలో పండించేట్టుగా మార్పు రావాల్సిన అవసరం ఉంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు కేవలం ఆహారధాన్యాలను మాత్రమే ఇచ్చే ప్రస్తుత విధానాన్ని మార్చి, వాటితో పాటు పప్పు దినుసులు, వంట నూనెలను కూడా సరఫరా చేయటం మొదలుపెట్టి, వాటిని సేకరించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం చేపడితే పంటల విధానంలో మార్పు వచ్చే అవకాశం ఉంది. ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేయాలి.

# తృణ ధాన్యాలని తృణ ప్రాయంగా తీసివేయకండి

లోకల్ ఫుడ్ హాబిట్స్ , సాంప్రదాయ పాతకాలం వంటలకు పాతరేసారు, రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. నిరాదరణకు గురవుతున్న రాగి, జొన్న, సజ్జలు :

ఆరోగ్యం – ఆహారం

డాక్టర్ ముచ్చుకోట సురేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సైన్సు వేదిక.

రాగి తిను వాడు రోగిగా మారడు,
సజ్జ తిను వాడు సజ్జనుండు వాడు,
కొర్ర తినువాడు అరభైలోను కుర్రోడే.
చిరు ధాన్యాలు తినువాడు చిరంజీవి అయినాడు.

రాయలసీమ ప్రాంతంలో అనాదిగా పండిస్తున్న పంటలు రాగి, జొన్న , సజ్జ, కొర్ర. వీటిని గడ్డి ధాన్యాలు, తృణ ధాన్యాలు చిరు ధాన్యాలని పేరు. గత 40 సంవత్సరాలుగా వీటి ధర చాల తక్కువ ఇప్పుడు 25 రూపాయలలోపే. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం, మంచి ఆరోగ్యం వచ్చే మార్గం తెలుపకుండా వ్యాపారాలు పెంచుకునే పద్దతికి గత ఐదు సంవత్సరాలనుండి శ్రీకారం చుట్టారు. ఈ దోపిడీ ఎంత దాక వెళ్లిందంటే ఇవి తింటేనే మానవాళి మనుగడ. మీరు ఆరోగ్యాంగా జీవించాలంటే మా దగ్గర 200 రూపాయలు పెట్టి ఆంద్రుకొర్రలు, 140 రూపాయలు పెట్టి సామలు, అరికలు తినండి అని శాసించే స్థాయికి ఎదిగారు. మనుషుల్లో వర్ణాలను చేసినట్లు వీరు సిరి ధాన్యాలు, తటస్థ ధాన్యాలు అని ఎవరికి తోచినట్లు వారు వర్గీకరణ చేశారు. చిరుధాన్యాలు లేదా తృణధాన్యాలు (%వీఅశ్రీశ్రీవ్ం%) ఆహారధాన్యాలలో చిన్న గింజ కలిగిన గడ్డిజాతి పంటలు. వీటిని ప్రపంచవ్యాప్తంగా ఆహారం కోసం, పశుగ్రాసం కోసం పెంచుతున్నారు. ఇవి ఒక శాస్త్రవిభాగం కాదుబీ వీటి సామాన్య లక్షణం చిన్న విత్తనాన్ని కలిగియుండడం మాత్రమే. ఇవి నీరు తక్కువగా అందే మెట్టప్రాంతాలలో పండి, పేదదేశాల ప్రజలకు ఆహారపు అవసరాల్ని తీరుస్తాయి. చిరుధాన్యాలు ప్రాచీనకాలం నుంచి మానవ పరిణామక్రమంలో ప్రముఖపాత్ర పోషించాయి. వర్షాభావ, ఎడారి ప్రాంతంలో ఈ ధాన్యాలు మానవులకు, పసువులకు ముఖ్య ఆహారం. భారతదేశములో జొన్నలు, సజ్జలు, రాగులు, వరిగెలు ఈనాటికీ వాడుకలో ఉన్నాయి. ఆఫ్రికా ఖండంలో కూడా త్రుణధాన్యాలు ప్రధానాహారం. ఈజిప్ట్ నందు, గ్రీస్ లో క్రీ.పూ లొనే చిరుధాన్యాలతో మధ్యమును తయారుచేసారు. చైనా, జపాన్, ఇండొనేషియా లలో నూడుల్స్ తయారీకి ఈనాటికీ వాడుచున్నారు. ఈ ధాన్యాలను ప్రాంత ఆహార అలవాట్లను బట్టి జావ కానూ, రొట్టె గానూ, లేదా సంకటి గానూ వాడెదరు. ఈ ధాన్యాల గడ్డి పసుగ్రాసంగా పనికి వచ్చును. నవీనకాలంలో త్రణధాన్యాల వాడుక తగ్గిననూ ప్రస్తుతకాలంలో వీటి వాడుక పెరుగుతున్నది.

చిరుధాన్యాలు పోషకవిలువలలో దాదాపు గోధుమలతో సరితూగును. మాంసకృత్తులు దాదాపు 10% బరువును కలిగివుంటాయి. విటమిన్ బి12, బి17, బి6, కూడా ఎక్కువ శాతం వుంటాయి. ఎక్కువ పీచుపదార్థాలు కలుగివుంటాయి కాబట్టి చిరుధాన్యాలు అరుగుదలకు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిది. ఇంకా చిరుధాన్యాలు పిల్లలకు, వృద్దులకు కావలసిన పోషకాలు ఎక్కువగా వుండుటచేత భారతదేశంలో వీటివాడుక ఎక్కువ.

రాగులు, సజ్జలు, జొన్నలు కొర్ర బియ్యం, అండు కొర్ర బియ్యం, సామలు బియ్యం, అరికెల బియ్యం, ఊదల బియ్యం ఈ ఏడు చిరు ధాన్యాలు ! ఎందుకంటే, చిరు ధాన్యాలే ముఖ్య ఆహారం గా – మీ ఆహారం మీరు తింటూ, మహమ్మారుల్లాగా పీడించే రోగాల బాధలనుండి కొంత మేరకు విముక్తి పొందగలగటం జరుగుతుంది? చిరు ధాన్యాలు 8 నుంచి 12.5% ఫైబర్ కలిగి ఉండటం వల్ల తిన్న తరువాత 5 నుండి 7 గంటల పాటు చిన్న మొత్తాలలో గ్లూకోజు ను వదులుతాయి. మన ఆరోగ్యాలు కాపాడతాయి. రోగాలను తగ్గిస్తాయి. రోగాలు రాకుండా ఆపుతాయి . చిరు ధాన్యాలనబడే 7 ధాన్యాలలో ఒక్కొక్కటీ కొన్ని కొన్ని దేహపు వ్యవస్థ లను సరి చేస్తాయి, రోగ నివారణ కూడా చేస్తాయి. మనకు అవసరమైన పోషకాలు, లవణాలు, అమీనో ఆమ్లాలు, విటమిను లో ఇవ్వటం లో చిరు ధాన్యాలదే ముందు చేయి. చిరు ధాన్యాలలో పీచుపదార్థం లేదా ఫైబర్ ధాన్యపుగింజ కేంద్రంనుండి బయటి వరకూ, పిండిపదార్థం లో పొరలు పొరలుగా అంతర్లీనమై ఉండటం వల్ల మనకు ఆరోగ్యం చేకూర్చటం లో పూర్తి దోహదం చేస్తాయి. ఇది తెలుసుకుంటే మన ఆరోగ్యాలు కాపాడుకోవటం లో సులువు తెలిసినట్లే. చక్కర వ్యాధి, అధిక రక్త పోటు, మోకాళ్ళ నొప్పులూ, ఊబకాయం, రక్తం లో పెరిగిన ట్రైగ్లిసెరైడ్స్ , కొలెస్ట్రాల్, మూర్ఛలు, గాంగ్రీనులు, క్యాన్సర్లు, మూత్ర పిండ వ్యాధులూ, గర్భాశయ వ్యాధులూ, వీర్య కణాలూ, చర్మ వ్యాధులూ – ఎటువంటి వ్యాధులు ఉన్నా, చిరుధాన్యాల సరైన పోషణ ద్వారా ఆరోగ్యం వైపు మీరు ప్రయాణిస్తారు.

పోలిష్ చేయని చిరు ధాన్యాల వాడకం ద్వారా ఎముక మజ్జ ఉత్తేజపరచటం, రక్త శుద్ధి , థైరాయిడ్, కాలేయం, క్లోమ గ్రంధుల మెరుగుపాటు, స్త్రీలలో ఆశించే %ూజూ ౦%, ఇతర పునరుత్పత్తి మండల సమస్యలు, మెదడు, జీర్ణ మండల వ్యాధులూ మొదలైన కష్టాలన్నీ తీర్చుకోవచ్చు. వీటి తో అన్ని రకాల పిండివంటలు వండుకోవచ్చు, వీటి ద్వారా రొట్టె లు చేసుకో వచ్చు, ఉప్మా, పొంగల్, ఇడ్లీ, దోస, బిరియాని, బిసిబేళ్ల బాత్ కూడా చేసుకోవచ్చు.

1983 లో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ప్రవేశపెట్టిన రెండు రూపాయల కు కిలో బియ్యము పథకం ద్వారా ఎక్కువ మంది వెనుకబడిన తరగతుల వారు, ఆర్థికంగా వెనుకబడిన వారు, షెడ్యూలు కులాలు తెగలకు చెందిన వారు ఆత్మాభిమానం కోసం తిన్న బియ్యము వారిలో ఎక్కువ శాతం డయాబెటిక్ వ్యాధికి దగ్గరయేలా చేసింది. నలభై సంవత్సరాల క్రిందట రాయలసీమ ప్రాంతంలో ఎక్కువ శాతం రాగి, జొన్న, సొజ్జలు, కొర్రలు వాడే వారు. కేవలం పండుగలు పబ్బాలకు మటుకే తెల్ల బియ్యం వాడేవారు. ఇప్పుడు చాలామంది కుహన మేధావులు తమ వ్యాపార ప్రయోజనాల నిమిత్తం లేక తమ ప్రాపకం కోసం అవార్డులకు రివార్డులకు, జీవిత సాఫల్య పురస్కారాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వీరికి సప్లై డిమాండు గురించి తెలియదు, ఏ పంట ఎక్కడ పండిస్తారో తెలియదు, వాటికి సరియైన మార్కెట్, గిట్టుబాటు ధర తెలియదు. తెలిసింది ఒక్కటే ఆకర్షణీయ మైన పద్దతిలో ప్యాక్ చేసి ఆంద్ర కొర్రలు 250 రూపాయలకు, సామలు , ఆరికెలు, వరిగెలు 120 రూపాయలకు అమ్మడం. ఈ వ్యాపారం కథానికలు రాసె వారి, వడ్డీ వ్యాపారస్తులు చివరకు అటల్ ఇంకుబేషన్ సెంటర్లలో కూడా కినోవా పాయసం 200 గ్రాముల ప్యాకెట్టు 180 రూపాయలు. గత సంవత్సరం ఎంతో ఆర్భాటంగా మొదలు పెట్టిన ఎఫ్ పి ఓ లు ఫార్మర్స్ ఇంట్రెస్ట్ గ్రూపు క్రియేట్ చేయకుండా 5 లక్షల రూపాయలు సీడ్ ఫండ్ తీసుకున్నారు. అలాగే లోకల్ ఫుడ్ హ్యాబిట్స్ మార్చకుండా వాటిని తయారు చేసే విధానం తెలియకుండా కేవలం ఆరోగ్య బూచిని చూపి డబ్బు చేసుకుంటున్నారు. చిన్న కమతాల్లో ఆంద్ర కొర్రలు సాగు చేయడానికి ప్రతి రైతుకు 2 కేజీలు పంచారు చివరకు సాగు చేసి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు లబోదిబో అని మొత్తుకుంటున్నారు. బై బ్యాక్ అని చెప్పిన సంస్థలు ఇప్పుడు ముఖం చాటేశారు.

రాయలసీమ రుచులు తయారు చేసే స్టార్ హొటళ్లలో సంగటి, నాటు కోడి పులుసు చేసే వారు అస్సాం, ఉత్తర భారతదేశానికి సంబంధించిన వ్యక్తులు. వీరికి సంగటి ఎలా చేయాలో తెలియదు కేవలం ఒక ముద్దలాగా చేసి కొంత నెయ్యి తో తాపడమే తెలుసు. వీరికి చికెన్ తెలుసు కాని అది నాటి కోడా , బ్రాయిలర్ కోడా లేక లేయర్ కోడా అని తెలియదు. చాల చోట్ల గోబీ అమ్మేవారు క్యాలీఫ్లవర్ గోబీ అని బోర్డులు పెడుతున్నారు అంటే ఇన్నాళ్లు తింటున్నది క్యాలీఫ్లవర్ కాదా ?

**ఎం.సురేష్‌బాబు**
**అనంతపురం**

# స్థితప్రజ్ఞుడు, రాజనీతిజ్ఞుడు పీవీ

బాబ్రీ మసీదు కూల్చివేతకు పీవీ తన మౌనంతో సహకరించారు అని నేడు అనేకులు నింద మోపుతున్నారు. రాజీవ్ గాంధీ హయాంలోనే విడాకులు పొందిన ముస్లిం మహిళలకు మనోవర్తిని వ్యతిరేకించిన ముస్లిం పెద్దల మద్దతు కోసం ప్రయత్నం చేశారు పీవీ. బీజేపీ ప్రాబల్యం తగ్గించడం కోసం బాబ్రీ మసీదు ప్రాంగణంలో 1986లో పూజలకు అనుమతిని, 1988లో అదే ప్రదేశంలో రామాలయ నిర్మాణ పునాది కార్యక్రమానికి అనుమతిని ఇచ్చారు. బాబ్రీ ఘటన సమయంలో యూపీలో ఉన్నది బీజేపీ ప్రభుత్వం, ప్రధానిగా తాను నడుపుతున్నది మైనారిటీ ప్రభుత్వం. రాష్ట్రపతి పాలన విధించాలా వద్ద అనే సందిగ్ధతకు పీవీ లోనయ్యారు. సంఘ్ శక్తులు ఇచ్చిన మాట తప్పి కూల్చివేతలో పాల్గొన్నాయి. ఇకనైనా బాబ్రీ ఘటనకు పీవీని బాధ్యుణ్ణి చేసే ప్రచారాన్ని “మేధావులు” మానుకోవాలి. ఆధునిక భారతదేశ చరిత్రలో పరిపాలనా రంగంలో సంస్కరణలకు ఆద్యుడిగా, మానవీయ ముఖం గల ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా, అణు కార్యక్రమాలతో దేశాన్ని నిలదొక్కుకునేలా చేసి భారత్?ను తన అరుదైన విదేశాంగ విధానాలతో ప్రాచ్య, పాశ్చ్యదేశాలతో అనుసంధానించిన దార్శనికుడిగా, అలాగే విప్లవ రక్తపాతం తగ్గించి భూసంస్కరణలను చేపట్టిన శాంతియుత విప్లవకారుడిగా, ప్రజా పాలకుడిగా చరిత్రలో చిరస్మరణీయమైన స్థానం పొందినవారు పి.వి. నరసింహారావు. దేశ చరిత్ర నిర్మాతల్లో ఒకరిగా ఉండే విశిష్ట స్థాయి గౌరవం అర్హత అన్ని పీవీకి ఉన్నాయి. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులతోపాటు, సమైక్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా భూసంస్కరణలను అమలు చేసిన పీవీ నరసింహారావుకు కూడా మన వ్యవసాయక సమాజం ఖచ్చితంగా ఋణపడి ఉండాలి. తెలంగాణ భారత్?లో విలీనం అయిన తర్వాత కమ్యూనిస్టు వ్యతిరేకతగల పటేల్ సైనిక బలగాల అండ చూసుకుని అనేక ప్రాంతాల్లో భూస్వాములు తిరిగి గ్రామాలు చేరుకుని ప్రజలు సాగు చేసుకుంటున్న భూములపై మళ్ళీ పెత్తనం కొనసాగించారు. ఈ పరిణామాలను వరంగల్, హైదరాబాద్, నాగపూర్ కళాశాలల విద్యార్థిగా, సోషలిస్టు భావాలు గల స్వామి రామానంద తీర్థ శిష్యుడిగా పీవీ గమనించారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక గ్రామీణ సమాజంలో భూస్వామ్య పెత్తందారీతనాన్ని బలహీనపరచాలని నిశ్చయించుకున్నారు. ఆగస్టు 30, 1972లో భూసంస్కరణల చట్టాన్ని రూపొందించి జూన్ 1, 1973న అమలులోకి తెచ్చారు. కమతాల వికేంద్రీకరణతో వ్యవసాయాభివృద్ధి జరుగుతుందని నిరూపించారు. బహుశా ముఖ్యమంత్రిగా పీవీ పాలన పూర్తి కాలం కొనసాగి ఉనట్లయితే పరిపూర్ణ స్థాయిలో భూసమస్యను పరిష్కరించేవారు. బాబ్రీ మసీదు కూల్చివేత అంశంలో పీవీ తన మౌనంతో సహకరించారు అని నేడు అనేకులు నింద మోపుతున్నారు. రాజీవ్ గాంధీ హయాంలోనే విడాకులు పొందిన ముస్లిం మహిళలకు మనోవర్తిని వ్యతిరేకించిన ముస్లిం పెద్దల మద్దతు కోసం ప్రయత్నం చేశారు పీవీ. బీజేపీ ప్రాబల్యం తగ్గించడం కోసం బాబ్రీ మసీదు ప్రాంగణంలో 1986లో పూజలకు అనుమతిని, 1988లో అదే ప్రదేశంలో రామాలయ నిర్మాణ పునాది కార్యక్రమానికి అనుమతిని ఇచ్చారు. బాబ్రీ ఘటన సమయంలో యూపీలో ఉన్నది బీజేపీ ప్రభుత్వం, ప్రధానిగా తాను నడుపుతున్నది మైనారిటీ ప్రభుత్వం. రాష్ట్రపతి పాలన విధించాలా వద్ద అనే సందిగ్ధతకు పీవీ లోనయ్యారు. సంఘ్ శక్తులు ఇచ్చిన మాట తప్పి కూల్చివేతలో పాల్గొన్నాయి. ఇకనైనా బాబ్రీ ఘటనకు పీవీని బాధ్యుణ్ణి చేసే ప్రచారాన్ని “మేధావులు” మానుకోవాలి. ఇందిర మంత్రివర్గంలో విదేశాంగ మంత్రిగా పీవీ సింగపూర్, థాయిలాండ్, దక్షిణ కొరియాలలో పర్యటించి ‘లుక్ ఈస్ట్’ పాలసీ ద్వారా భారత్, తూర్పు ఆసియా దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించారు. అదే సమయంలో చైనాలో డెంగ్ జియాంగ్ పాలనలో రాజ్య నియంత్రిత పరిశ్రమలతో పాటు ఇతర మార్కెట్ రంగాలలో స్వదేశీ విదేశీ పెట్టుబడులకు అనుమతిని ఇచ్చి సాధించిన పురోగతిపై ఆసక్తి పెంచుకున్నారు. ఆర్థిక విపత్తుల కాలంలో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పీవీ విల్లీ బ్రాండిట్ అనే జర్మన్ ఆర్థికవేత్త ప్రతిపాదించిన సామాజిక ప్రజాస్వామిక దృక్కోణ ఆర్థిక సంస్కరణలకు పూనుకున్నారు. ప్రస్తుత పాలకుల లాగా ఏవో కొన్ని స్వదేశీ విదేశీ సంస్థలకు లాభం చేకూర్చడానికి పీవీ సంస్కరణలకు పునుకోలేదు. 1991-96 నాటికి పీవీ సంస్కరణల వల్ల భారత్‌లో సాఫ్ట్వేర్ రంగం అనూహ్యంగా పెరిగి డాలర్ల రూపంలో ఆదాయం పెరిగింది. విదేశీ మారక ద్రవ్యం నిల్వలలో సురక్షిత స్థాయికి చేరుకున్నాము. నూతన యువతరానికి ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. ధనిక మధ్యతరగతి వర్గం ఏర్పడింది. సూక్ష్మబుద్ధిగల రాజకీయ చతురతతో, విశిష్ట గుణసంపదతో, నిరంతర అధ్యయన పఠికత్వంతో తన రాజకీయ అధికారాన్ని ఉపయోగించుకున్న నిఖార్సయిన తెలంగాణ మందారం, దక్షిణ భారత ఆత్మగౌరవ కేతనం మన పీవీ.

## ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి



**చల్లపల్లి (ప్రజాపాలన) :** తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వరిపంట ముంపుకు గురై దెబ్బతినడంతో మనస్తాపానికి లోనై ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని 25 లక్షలు అందించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ,సిపిఐ కృష్ణాజిల్లా కార్యదర్శి అక్కినేని వనజ డిమాండ్ చేశారు. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని చల్లపల్లి మండలంలో బుధవారం సాయంత్రం సిపిఐ రాష్ట్ర నాయకులు పర్యటించి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కుటుంబంను పరామర్శించారు.చల్లపల్లి మండలం చింతలమాడలో సాంబశివరావు, పాగోలులో గద్వాల కృష్ణరాజు కుటుంబాలను వారు పరామర్శించారు. ఆయా కుటుంబాలను కలిసి వారు ఆత్మహత్యలకు కారణాలను అడిగి తెలుసుకోవడం తోపాటు అప్పుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు వచ్చినది రానిది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి సహాయం అందించే విధముగా కృషి చేస్తామని రైతు ఆత్మహత్యలపై ముఖ్యమంత్రికి లేఖ రాయనున్నట్లు ఆయన తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలో నలుగురు కౌలు రైతులు ఒకే నెలలో ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమన్నారు.రైతు ఆత్మహత్యలపై ప్రభుత్వం స్పందించాలని ఆయా కుటుంబాలను ఆదుకోవడంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని రైతుల నుండి రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతు ఆత్మహత్యలపై ప్రభుత్వం స్పందించని పక్షంలో రైతు ఉద్యమాన్ని పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు వారు ప్రకటించారు. ఈ పర్యటనలో సిపిఐ నాయకులు హనుమాన్ సురేంద్రనాథ్ బెనర్జీ, గుత్తికొండ రామారావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్లలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు



**గుడ్లవల్లేరు, ప్రజాపాలన :** మండలంలోని తాడిచర్ల గ్రామం నందు అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆంధ్ర ప్రదేశ్ సెక్రెటరీ ముత్యాల జయరాజు ఏర్పాటు చేసిన సెమి క్రిస్మస్ వేడుకలకు అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు జాన్ బెన్నీ లింగం ముఖ్య అతిథిగా విచ్చేసినారు . జాన్ బెన్నీ లింగం మాట్లాడుతూ రెండువేల సంవత్సరాల క్రితం దేవుడైన ఏసుప్రభువు మానవ శరీర ఆకారంలో కన్య మరియ గర్భమున జన్మించటం అనే విషయాన్ని అప్పటి రాజు అయినా హేరోదు జీర్ణించుకోలేకపోయాడు. ఈ రోజుల్లో కూడా ఏసు క్రీస్తు ప్రభువు వారి పుట్టిన రోజు వేడుక కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారు. ఈయన ప్రపంచానికే దేవుడు, అవునన్నా కాదన్నా లోక రక్షకుడు క్రీస్తు అని అన్నారు. అనంతరం సెమి క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని జాన్ బెన్నీ లింగం కొందరు పేదలకు దుప్పట్లను పంచిపెట్టారు. నిర్వాహకులు ముత్యాల జయరాజు ఆధ్వర్యంలో సుమారు మూడు వందల మందికి క్రిస్మస్ విందు ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ఏఐసిసి గుడ్లవల్లేరు మండల అధ్యక్షులు పి విజయ రాజు ట్రెజరర్ కె జయరాజు చంటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందాలి

### పొన్నూరు ఎమ్మెల్యే కిలారి



**పొన్నూరు, ప్రజాపాలన :** నిరుపేద ప్రజలు ఏళ్ళతరబడి సొంతింటి కలను సాకారం చేయాలన్న సంకల్పంతో వారికి సత్వరమే ఇంటి స్థలాలను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. "నవరత్నాలు – పేదలందరికీ ఇళ్ళు" కార్యక్రమంలో భాగంగా ఈనెల 25వ తేదీన ఇళ్ళ స్థలాల పంపిణీ జరుగనున్న నేపథ్యంలో అర్హులందరికీ ఇళ్ళపట్టాలు అందేలా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. బుధవారం గుంటూరు నగరంలోని పొన్నూరు ఎమ్మెల్యే కార్యాలయంలో రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్, టౌన్ ప్లానింగ్, మండల పరిషత్, తదితర శాఖల అధికారులతో కిలారి వెంకట రోశయ్య సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సొంత ఇల్లు ఉంటే వచ్చే ఆత్మగౌరవం, సంతోషం మాటల్లో వర్ణించలేనిదన్నారు. పేదలందరికీ ఇళ్ళ స్థలాలిచ్చి ఇళ్ళు కట్టించాలన్న దృఢ సంకల్పం ప్రభుత్వానికి ఉందని చెప్పారు. పేద ప్రజల సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలోనే ప్రజాసమస్యల పరిష్కారాలు, కల్పించాల్సిన మౌళిక సదుపాయాలపై అధికారులకు పలురకాల సూచనలు చేశారు.

# పట్టణంలో ఇళ్ల లబ్ధిదారులతో భారీ ప్రదర్శన

### ఎమ్మెల్యే రజిని




**చిలకలూరిపేట. ప్రజాపాలన :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ క్రిస్మస్, సంక్రాంతి, నూతన సంవత్సరం పండుగల సీజన్‌లో ప్రతి కుటుంబానికి ఒక కొత్త ఇంటిని కానుకగా ఇస్తున్నారని, ఇంటింటికీ నిజమైన పండుగ అంటే ఇదేనని శాసనసభ్యురాలు విడదల రజిని తెలిపారు. ఈ నెల 25వ తేదీన ప్రభుత్వం ఉచితంగా పేదలందరికీ ఇళ్ల స్థలాలు అందజేస్తున్న విషయం తెలిసిందే. చిలకలూరిపేటలో ఇళ్ల స్థలాలు పొందబోతున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే విడదల రజిని పట్టణంలో బుధవారం ప్రదర్శన నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి నరసరావుపేట సెంటర్ మీదుగా వైఎస్సార్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీకి ఇళ్ల స్థలాల లబ్ధిదారులైన మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహజంగా పండుగల సమయంలో సహజంగా ఇళ్లకు బహుమతులు వస్తుంటాయని, కానీ మా ప్రభుత్వం ఇంటినే బహుమతిగా ఇచ్చిందని చెప్పారు. ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాక ప్రతి ఇంటికి తొలి అతిథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే అవుతారని, ప్రతి గడపలో ఉండబోయే జగనన్న చిత్రపటమే అందుకు నిదర్శనమని తెలిపారు. ఏకకాలంలో 30 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చి, ఇళ్ల నిర్మాణాలు మొదలు పెట్టబోతున్నామని, ఇది ఒక చరిత్ర అని, గతంలో ఎప్పుడూ ఇలాంటి గొప్ప కార్యక్రమాలు ఏ ప్రభుత్వాలు చేయలేదని తెలిపారు. ప్రజల గెలుచుకున్న ప్రభుత్వం మాది అని గర్వంగా చెప్పగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బొల్లెద్దు చిన్న,పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మారు బోయిన నాగరాజు, ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, మునిసిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి కొలిశెట్టి శ్రీనివాసరావు(గోల్డ్) నాయకులు తాళ్ళ అంజిరెడ్డి, కొండవీటి ఆంజనేయులు,తోట బ్రహ్మస్వాములు, షేక్ అలిమియా, నకిరికంటి శ్రీకాంత్, దాసరి మర్థు, కరిముల్లా, సాతులూరి రవి,షేక్ బాజి, షేక్ సుభాని, షేక్ సైదా, ఊసా రమేష్, మోషే, సైదా, ఇక్కుర్తి పవన్, సి. హెచ్ భారతి, అన్నపురెడ్డి శ్రీలక్ష్మి, గుంజి పద్మావతి, బండారు కొటేశ్వరమ్మ, ఖాదర్, కరిముల్లా, శివమణి, బిట్రా రాజేంద్ర,కోట నాయక్, జెత్య నాయక్,రంగా నాయక్, మస్తాన్, బండారు జయ, కొచ్చెర్ల కిషోర్, కుల్లి చిన్నబాబు మరియు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలు రోటరీకే సాధ్యం - ఎమ్మెల్యే గోపిరెడ్డి

### రోటరీ క్లబ్ ఆఫ్ నరసరావుపేట ఆధ్వర్యంలో టాయిలెట్స్ బ్లాక్స్, వాటర్ ఆర్వో ప్లాంట్, స్కూల్ బెంచీలు బహుకరణ







**నరసరావుపేట. ప్రజపాలన :** నరసరావుపేట మండలం యల్లమంద గ్రామంలో బుధవారం జెడ్.పి.హై స్కూల్‌లో రోటరీ క్లబ్ఆఫ్ నరసరావుపేట, రోటరీ మెట్రోపొలిటీన్ సమ్మన్నాహ, రోటరీ సైమన్స్ ఐలాండ్ క్లబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ ఫౌండేషన్ గ్లోబల్ గ్రాంట్ సహకారంతో హ్యాపీ స్కూల్స్ ప్రాజెక్ట్ లో భాగంగా 10 లక్షలు విలువ చేసే టాయిలెట్ బ్లాక్స్, యూరినల్స్ మరియు ఆర్.ఓ.వాటర్ ప్లాంట్ ప్రాజెక్ట్స్ ను యల్లమంద స్కూల్ లో ఇనాగరేషన్ చేయడం జరిగింది. అలాగే కోటప్పకొండ గ్రామం లోని జడ్.పి.హై స్కూల్ నందు 8.5 లక్షల విలువ చేసే టాయిలెట్ బ్లాక్స్, యూరినల్స్ మరియు 140 స్కూల్ బెంచీలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసన సభ్యులు రోటరియన్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనువాస రెడ్డి, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వడ్లమాని రవి, డిస్ట్రిక్ట్ గవర్నర్ నామిని తాళ్ల రాజశేఖర్ రెడ్డి,రోటరీ ఫౌండేషన్ చైర్మన్ అన్నే రత్న ప్రభాకర్‌లు విచ్చేసి వారి చేతుల మీదగా టాయిలెట్ బ్లాక్స్, ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ను ఓపెనింగ్ చేయడం జరిగింది. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసిరెడ్డి మాట్లాడుతూ రోటరీ హ్యాపీ స్కూల్స్ లో భాగంగా 48 లక్షల రూపాయల తో నరసరా వుపేట లోని తొమ్మిది స్కూల్స్ లో హ్యాపీ స్కూల్స్ ప్రాజెక్ట్స్ చేస్తున్నారని, అలానే 26 లక్షల రూపాయల వ్యయంతో పట్టణ నడిబొడ్డున గడియారం స్తంభం నిర్మిస్తున్నారని, అలానే గవర్నమెంట్ హాస్పిటల్ లో 40 లక్షల రూపాయల వ్యయంతో డయాలసిస్ యూనిట్, అత్యాధునిక ఎక్విప్మెంట్ తో పరికరాలు ఇస్తునారని మరి కొద్ది రోజుల్లో గాంధీ పార్క్‌ని కూడా 20 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసే కార్యక్రమం కూడా చేయడం జరుగుతుందని ఇలాంటి అభివృద్ధి పనులు ఖర్చుతో కూడుకున్న కార్యక్రమాలు సమర్ధవంతంగా ఒక్క రోటరీ మాత్రమే చేయగలుగుతుందని కొనియాడారు రోటరీ సంస్థను అభినందిస్తూ ఈ రోజు నిర్మించిన టాయిలెట్ బ్లాక్స్ , పిల్లలందరు మంచినీరు తాగాలని సేఫ్ డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్ ని కూడా ఓపెన్ చేసారని విద్యార్థిని విద్యార్థులందరు వీటిని శుభ్రంగా ఉపయోగించుకొని చక్కగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని తెలియజేసారు అలానే గవర్నమెంట్ వారు నిర్వహించే నాడు - నేడు కార్యక్రమంలో కూడా స్కూల్స్ లో మంచి సదుపాయాలు కలిగిస్తున్నామని ప్రైవేట్ స్కూల్స్ కన్నా అధిక శాతం మంది పిల్లలు గవర్నమెంట్ స్కూల్స్ లోనే ఎక్కువ మంది జాయిన్ అవుతున్నారని తెలిపారు రోటరీ వారు కూడా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని అభినందిస్తూ యల్లమంద కోటప్పకొండ స్కూల్స్ నందు మాచింగ్ గ్రాంట్ ఫండ్ ను కొంత వసూలు చేసి రోటరీ క్లబ్ వారికి అందించి ఈ కార్యక్రమం నిర్వహించడానికి సహకరించిన స్కూల్ పేరెంట్ కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పొట్టి శశి భూషణ్ కార్యదర్శి వనమా పవన్ కుమార్, స్కూల్ హెడ్ మాస్టర్లు ఎర్రం హనుమంతరావు, కృష్ణ నాయక్, ప్రాజెక్ట్ కమిటీ చైర్మెన్స్ జమ్ముల రాధాకృష్ణ, మేల్లచేరువు సుమిత్ర కుమార్, కె.వి.ఆంజనేయులు, కపలవాయి రమేష్ చంద్ర దత్తు, రాయల శ్రీనివాసరావు, పాశం కృష్ణారావు, యస్ కె.జిలానీ మాలిక్, మురారిశెట్టి వెంకటేశ్వర రావు, స్కూల్ అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు మరియు రోటరాక్ట్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడులో రహదారుల అభివృద్ధికి కేంద్రమంత్రిని కలసిన ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు



న్యూఢిల్లీ, ప్రజాపాలన : ఢిల్లీలో.. కేంద్ర రోడ్లు, రవాణా శాఖా మంత్రి నితిన్ గడ్కరీని, కేంద్ర ముఖ్య కార్యదర్శి అరమనే గిరిధర్‌ను, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కార్యదర్శిని కలిసి.. పల్నాడు ప్రాంత రహదారుల అభివృద్ధి గురించి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అభ్యర్థించారు. విభజన హామీ ప్రకారం పల్నాడులోని.. రహదారులను అభివృద్ధి చేయండి. పేరెచర్ల – కొండమోడు, మాచెర్ల–దాచేపల్లి మార్గాలను జాతీయ రహదారులుగా విస్తరణ చేపట్టండి. వీటి అభివృద్ధితో పల్నాడు రవాణా వ్యవస్థకు మెరుగులు. అమరావతి–అనంతపురం ఎక్స్‌ప్రెస్‌హైవే, విజయవాడ బైపాస్ అభివృద్ధిని త్వరగా చేపట్టండి అని నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన పలు రోడ్ల, రవాణా, రహదారుల ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు, నిధుల గురించి.. రాష్ట్ర రోడ్లు, భవనాల ఖాఖ మంత్రి, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శులు.. మాలగుండ్ల శంకరనారాయణ, కృష్ణబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్ర మంత్రిత్వ శాఖతో మంగళవారం భేటీ అయ్యారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రధానంగా పెరేచర్ల – కొండమోడు, మాచర్ల–దాచేపల్లి రాష్ట్ర రహదారులను, జాతీయ రహదారులుగా మార్చి అభివృద్ధి చేస్తామని, విభజన చట్టం ప్రకారం కేంద్రం వాగ్దానం ఇచ్చిందని, వీటిని హైదరాబాద్‌ను గుంటూరుకు అనుసంధానించే జాతీయ రహదారులుగా మార్చటంలో... కేంద్ర రహదారి, రవాణా మంత్రిత్వ శాఖ పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చిందని, దీనిని నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న ఈ రహదారుల సామర్థ్యం వాహన రవాణా డిమాండ్‌కు సరిపోదని, ప్రయాణం కూడా అధిక సమయం పడుతుందని వీటిని త్వరగా జాతీయ మార్గాలుగా విస్తరించి, అభివృద్ధికి పూనుకోవాలని కోరారు. వీటి అభివృద్ధి పల్నాడు ప్రాంత రవాణా వృద్ధిని పెంచడానికి, స్థానిక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అలాగే అమరావతి–అనంతపూర్ ఎక్స్‌ప్రెస్‌వేను వేగంగా ట్రాక్ చేయాలని అభ్యర్థించారు. కాజా నుండి విజయవాడ బైపాస్ అభివృద్ధిని కూడా సమీక్షించారు.

## ఎంఆర్సీల ముందు నిరసనలో ఉపాధ్యాయులంతా పాల్గొనాలి-రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు

**చీరాల (ఒంగోలు) :** రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు,డిసెంబర్ 24న మండల కేంద్రాలల్లో ఎమ్మార్సీ కార్యాలయాల ఎదుట,మాన్యువల్ కౌన్సిలింగ్ బ్లాక్ పోస్టు చూపాలి, మీడియం మార్పు (చైల్డ్ ఇన్ఫోలో),సంఘనాయకులపై కేసులు ఎత్తివెయ్యాలి, తదితర ప్రధాన డిమాండ్ల సాధనకోసం నిరసన ధర్నాకు పిలుపునిచ్చింది. అదేరోజు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రహ్మణ్యం, కెఎస్‌లక్ష్మణరావు, రాము సూర్య రావు, ఐ వెంకటేశ్వరరావు, వై శ్రీనివాసులురెడ్డి స్వతంత్ర ఎమ్మెల్సీ కత్తినరసింహారెడ్డి, పి.రఘువర్మలు విజయవాడలో రిలేనిరాహారదీక్షలు చేపడుతున్నారు. కావున ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎమ్మార్సీకార్యాలయం, చీరాలవద్ద 24వతేదీ ఉదయం11గంటలకు అధికసంఖ్యలో పాల్గొని నిరసన ధర్నాను విజయవంతంచేయాలని ఫ్యాప్టోనాయకులు జి.సూరిబాబు, వి.ప్రభాకరరావు, షేక్ జాని బాషా, కె.వీరాంజనేయులు, కుర్రా రామారావు, మల్లేశ్వరరావు, పిఎస్వీ ప్రసాద్ తదితరులు ఒక ప్రకటనలో కోరారు. బదిలీలకోసం దరఖాస్తు చేసుకున్న ప్రతిఉపాధ్యాయుడు హాజరు కావాలని కోరారు.

## చీరాలలో 144 సెక్షన్ అమలులో ఉంది : సిఐ



**చీరాల (ప్రజా పాలన) :** చీరాల లో 144 సెక్షన్ అమలులో ఉందని వన్ టౌన్ సర్కిల్ ఇనస్పెక్టర్ రాజమోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వాహనాల ద్వారా ప్రచారానికి లేదా ఇతరత్రా కార్యక్రమాలకు మైక్ పర్మిషన్ లేదని చెప్పారు. అలాగే ఒక చోట కొంతమంది గుమిగూడి ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండవలసిందిగా సీఐ కోరారు .

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**చీరాల(ఒంగోలు), ప్రజాపాలన :** చీరాల 31వ వార్డు వైసీపీ నాయకుడు సల్లూరి సత్యానందం ఆధ్వర్యంలో సెయింట్ ఆన్స్ స్కూల్ దగ్గర సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ చేతుల మీదుగా వృద్ధ మహిళలు, దివ్యాంగులు, వితంతువులు ఐదువందలమందికి



చీరలు పంపిణీ చేయడం జరిగినది. పెయింట్ వర్కర్స్ కి 40 మందికి బట్టలు పంపిణీ చేశారు. ఆరువందల మందికి భోజన కార్యక్రమాలు జరిగినవి. సత్యానందం సేవాతత్పరత భావాన్ని ఆమంచి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మోదుగుల రమేష్, శీలంశ్యాము, కోటిదాసు, గుదంటి సత్యం, ఆమంచి దళం మేరుగ ఇస్సాకు, కిషోర్, పవన్ కుమార్, కంచర్ల బుల్లిబాబు, సల్లూరి దేవయ్య, కనపర్తి బుజ్జిబాబు, సల్లూరి సత్యానందం, సల్లూరి సజిని తదితరులు పాల్గొన్నారు.

# చేనేత స్థితిగతులపై సమీక్ష

## అసిస్ట్ చేయూత కార్యక్రమాలపై అభినందనలు



**చీరాల(ఒంగోలు), ప్రజాపాలన :** చేనేత వస్త్ర రంగంలొ కోవిడ్ ఈ సమయంలో మార్కెటింగ్ అవకాశాలు,వ్యక్తిగత వేతనాలు, రుణ సౌకర్యాలు, అసిస్ట్ కార్యక్రమాల గురించి చర్చించారు.చీరాల మండల పరిధిలోని జాండ్రపేట అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ లో ఫంక్షన్హాలులో అసిస్ట్ సంస్థ, డికెఎ ఆస్ట్రియా వారి సంయుక్త ఆధ్వర్యంలో, చేనేత సంఘం ప్రతినిధులు కార్మికులు, సొసైటీ ప్రెసిడెంట్ లతో సుమారు 80 మంది సభ్యులతో సమావేశం నిర్వహించారు. ముఖాముఖి చర్చా కార్యక్రమం జరిగింది.రౌండ్ టేబుల్ సమావేశంలో చేనేత చేయూత అవసరం అని తీర్మానించారు. కార్యక్రమంలో వీవర్స్ సర్వీస్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ హిమజ కుమార్,హ్యాండ్లూమ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఉదయ్కుమార్, రాష్ట్ర చేనేత జన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మాచర్ల మోహన్‌రావు, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బి.సురేంద్ర బాబు అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ జె.కృష్ణ హరీష్, అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ విష్ణుప్రియ, అసిస్టెంట్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.వి.రామారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపు గీతాజయంతి ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలు



**చీరాల(ఒంగోలు) ప్రజాపాలన :** గీతాజయంతి ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పేరాల శ్రీ మదనగోపాల స్వామి వారి దేవస్థానంలో, ఉత్తర ద్వార దర్శనం ప్రత్యేకపూజలు జరుగుతాయని, ఆలయఅర్చక స్వాములు రావులకొల్లు వెంకట రంగాచార్యులు, సహాయ ఆలయ అర్చకస్వాములు చెన్నకృష్ణమాచార్యులు తెలిపారు. వ్యవస్థాపక ధర్మకర్తలు జక్కా రమేష్, డాక్టర్ జక్కా.మోహనమురళీధరరావు ల సహకారంతో, దేవాదాయశాఖ మేనేజర్ టీవీ.శివనాగదాసు పర్యవేక్షణలో, జరగనున్న ప్రత్యేకపూజలలో భక్తులు పాల్గొని, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని అర్చకస్వాములు కోరారు. ఈనెల 25వ తేదీ శుక్రవారం ఉదయం తెల్లవారుజామున నుండి ప్రత్యేక పూజలు జరుగుతాయని వెల్లడించారు.

# రాయపాటి అవినీతిలో బాబు వాటా ఎంత?



**అమరావతి, డిసెంబర్ 23 (ప్రజాపాలన) :** మాజీ టీడీపీ ఎంపీ రాయపాటి సాంబశివరావు బ్యాంకుల నుంచి లూటీ చేస్తే.. టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఎందుకు నోరు మెదపలేదని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే జోగి రమేష్ ప్రశ్నించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దోచుకుని తినడంలో చంద్రబాబు నెంబర్ వన్ అని విమర్శించారు. టీడీపీ నేతలు.. మాల్యా, దావూద్‌లను మించిపోయారని మండిపడ్డారు. రాయపాటి సాంబశివరావు చేసిన అవినీతిలో బాబు వాటా ఎంత?.. తెలుగుదేశం పార్టీ వాటా ఎంతో చెప్పాలి?.. పోలవరం కాంట్రాక్టు ధారాదత్తం చేసింది చంద్రబాబు కాదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నూతన సంవత్సర కాలెండర్‌ని ఆవిష్కరించిన డి.ఎస్.పి, బీసీ కమిషన్ సభ్యులు



**చీరాల(ఒంగోలు) (ప్రజాపాలన) :** చీరాలలో రమేష్ డయాగ్నో స్టిక్స్ రక్త పరీక్షా కేంద్రంలో చీరాల సబ్ డివిజనల్ పోలీస్ అధికారి పీ.శ్రీకాంత్ చేతుల మీదుగా, సెమీ క్రిస్మస్ కేక్ ను కత్తిరించి, బీసీ కమిషన్ సభ్యులు ప్రముఖ బిసి నాయకులు అవ్వారు ముసలయ్య మరో ముఖ్య అతిథిగా హాజరై డిఎస్పి శ్రీకాంత్తో కలిసి నూతన సంవత్సర కాలెండర్ ని ఆవిష్కరించారు. స్థానిక చీరాలలోని గవర్నమెంట్‌హాస్పిటల్ రోడ్డులో ఉన్న రమేష్ డయాగ్నొస్టిక్ సెంటర్ నందు సెమీ క్రిస్మస్ సందర్భంగా చీరాల డి.ఎస్.పి శ్రీకాంత్ కేక్ కట్ చేసి నూతన క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రమేష్ డయాగ్నోస్టిక్స్ నిర్వాహకులు రమేష్ చేస్తున్న సేవలు, పదిమందికి ఉపయోగపడేలా ఉండాలని, అదేవిధంగా చీరాలలో ఎంతోమంది పేదలకు రక్తపరీక్షలు అతితక్కువ ఖర్చుతో ప్రజలకు అందిస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా సెమీ క్రిస్మస్ వేడుకలు అందరినీ ఒకచోటకు చేర్చి భక్తి శ్రద్ధలతో నిర్వహించటం ఐకమత్యానికి నిదర్శనమన్నారు. మరిన్ని నూతన సంవత్సరాలు ఇదే విధంగా జరుపుకోవాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

# 40 మంది తమ్ముళ్లు బంధువులే...

**విజయవాడ, డిసెంబర్ 23, (ప్రజాపాలన) :** ప్రధాన ప్రతిపక్షం టీడీపీలో ఎటు చూసినా బంధువర్గమే కనిపిస్తోంది. వియ్యంకులు, అల్లుళ్లు, చెల్లెళ్లు, అన్నలు, కుమార్తెలు, కుమారులు ఇలా.. నాయకుల బంధువులతోనే పార్టీ పూర్తిగా నిండిపోయిన ట్టు కనిపిస్తోంది. ఇలా దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 30 నుంచి 40 నియోజకవర్గాలు బంధువులతోనే తొణికిసలాడుతున్నాయని అంటున్నారు పరిశీలకులు. 175 నియోజకవర్గాల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలు 40 వదిలేస్తే మిగిలిన జనరల్ నియోజకవర్గాల్లో 35కు పైగా ఈ బంధువులే పంచుకున్న పరిస్థితి ఉంది. దీంతో పార్టీలో యువతకు, కష్టపడే వారికి ఇంకెక్కడ అవకాశాలు వస్తాయో ? అర్థం కాని దుస్థితి. ఉదాహరణకు విజయనగరంలో కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు ఆయన కుమార్తె, శ్రీకాకుళంలో కింజరాపు కుటుంబం నుంచి అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు, రామ్మోహన్ సోదరి ఆదిరెడ్డి భవానీ రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే. ఈ కుటుంబానికే మూడు సీట్లు. ఇక విశాఖ విషయానికి వస్తే మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు (ప్రస్తుతం టీడీపీలోనే ఉన్నారు) ఆయన ఇద్దరు వియ్యంకులకు మూడు సీట్లు ఉన్నాయి. గంటా విశాఖ నార్త్ ఎమ్మెల్యేగా ఉంటే, ఆయన వియ్యంకుల్లో నారాయణ నిన్నటి వరకు నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్. ఇప్పటకీ అక్కడ తెరవెనక అంతా ఆయన పెత్తనమే. ఇక గంటా మరో వియ్యంకుడు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ఇన్‌చార్జ్.ఇక, తూర్పు గోదావరి జిల్లాకు వస్తే.. మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ఫ్యామిలీ తునిలో దశాబ్దాలుకుగా పాతుకుపోతే? ఆయన వియ్యంకుడు పుట్టా సుధాకర్ మైదుకూరులో పాగా వేశారు. ఆయన గెలవడని తెలిసినా సీటు ఇవ్వక తప్పని పరిస్థితి. ఇక, గుంటూరు విషయానికి వస్తే వియ్యంకులు జీవీ ఆంజనేయులు (వినుకొండ), కొమ్మాలపాటి శ్రీధర్ (పెదకూరపాడు) రెండు చోట్ల పాగా వేసేశారు. ప్రస్తుతం పార్టీ పరిస్థితి సంక్లిష్టంగా ఉండడంతో ఈ గ్యాప్‌ను భర్తీ చేస్తామంటూ కొమ్మాలపాటితో పాటు మరో సీనియర్ నేత యరపతినేని తమ వారసులను రంగంలోకి దింపుతోన్న పరిస్థితి.అనంతపురం జిల్లాలో మాజీ మంత్రి పరిటాల సునీత.. కుమారుడు శ్రీరాంలు ఇష్టమైనా కష్టమైనా ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల బాధ్యతలు తీసుకోక తప్పని పరిస్థితి ఉంది. ఇక అదే జిల్లాలో జేసీ కుటుంబానికి తాడిపత్రి అసెంబ్లీ, అనంత ఎంపీ సీటు ఇచ్చేయాలి. ఈ ఒక్క జిల్లాలోనే రెండు ఫ్యామిలీలకు రెండు సీట్లు అంటే మిగిలినోళ్లకు చోటెక్కడ అన్న ఆవేదన ఉంది. విజయవాడను పరిశీలిస్తే.. ఎంపీ కేశినేని నాని, ఆయన కుమార్తె శ్వేత దీనిపై కూడా పార్టీ వర్గాల్లో అసంతృప్తి ఉంది.

అదే సమయంలో ఇక్కడే గద్దె రామ్మోహన్ నగరంలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉండగా.. ఆయన భార్య జడ్పీ మాజీ చైర్మన్ అనూరాధ కూడా మరో స్థానంలో పాగా వేసేందుకు కాచుకునే ఉన్నారు. తమ సొంత నియోజకవర్గం గన్నవరం నుంచి ఛాన్స్ రాకపోదా ? అన్న ఆశతో ఉన్నారు. ఇక, చంద్రబాబు కుటుంబం నుంచి ఏకంగా నలుగురు రాష్ట్రంలో చక్రం తిప్పుతున్నారు. ఒకరు ఆయన, రెండు ఆయన కుమారుడు లోకేష్, మూడు వియ్యంకుడు బాలయ్య, నాలుగు బాలయ్య అల్లుడు విశాఖ నుంచి పోటీ చేసి ఓడిపోయిన భరత్. ఈ కుటుంబానికే నాలుగు సీట్లు ఫిల్ అయ్యాయిఇలా .. ఎటు చూసినా.. 30 నుంచి 40 మంది వరకు వారసులే పార్టీలో కనిపిస్తున్నారు.

వీరికి టికెట్లు ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది. దీంతో అసెంబ్లీ అంతా రేపు టీడీపీ బంధువులతోనే నిండిపోతుందన్న అసంతృప్తులు పార్టీ ఎక్కువ అవుతున్నాయి. టీడీపీ పరిస్థితి ఇలా ఉంటే.. వైసీపీ పరిస్థితి భిన్నంగా ఉంది. సీఎం జగన్ ఇలాంటి వాటికి దూరంగా ఉంటున్నారు. ఎన్నికల్లో తన కోసం ప్రచారం చేసిన తల్లిని, చెల్లిని కూడా పక్కన పెట్టి.. బంధు వర్గాన్ని దూరంగా ఉంచుతుండడం గమనార్హం. మరి ఈ విషయంలో చంద్రబాబు ఎలా రియలైజ్ అవుతారో చూడాలి.

# మధ్యలోనే నిలిచిపోయిన దారులు

**ఒంగోలు, డిసెంబర్ 23, (ప్రజాపాలన) :** అక్కడ రోడ్లన్నీ సగం సగమే. కాల్వలు సరిగ్గా లేవు. నిత్యం వందలాది వాహనాలు, వేలాది మంది ప్రజలు ఆ రోడ్లపై నిత్యం రాకపోకలు చేస్తుంటారు. అనునిత్యం బిజీగా ఉండే రెండు ప్రధాన రోడ్ల విషయంలో అటు ప్రజా ప్రతినిధులు, ఇటు అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. గత ప్రణాళికలను పక్కనపెట్టి తమకేమిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఒంగోలులోని శ్రీనివాస మహల్ పక్కన మినీ బైపాస్ రోడ్డు ఉంది. 40 అడుగుల విస్తీర్ణం కలిగిన ఈ రోడ్డు మహేంద్రనగర్, గోపాలనగర్, కమ్మపాలెం మీదుగా కరవది డొంక దశరాజుపల్లి రోడ్డులో కలుస్తుంది. దాదాపు కిలోమీటరు పొడవు ఉంటుంది. ఇక్కడ సిమెంటు రోడ్డు వేయాలని, కాల్వలను రిపేరు చేసి కల్వర్టులు కట్టాలని గతంలో రూ.75 లక్షల నిధులు మంజూరు చేశారు. శ్రీనివాస మహల్ నుంచి దక్షిణం వైపున కొంత పని జరిగింది. రోడ్డును రెండు బిట్లుగా విభజించి పనులు చేశారు. ఒక వైపు బిట్టు పూర్తి చేసి రెండో వైపు బిట్టును వదిలేశారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. కాంట్రాక్టర్‌కు పార్ట్ బిల్లు ఇచ్చారు. తరువాత రెండో పార్టు రోడ్డు ఎందుకు నిలిపివేశారో ఎవరికీ అంతుపట్టని పరిస్థితి. దాదాపు కిలోమీటరు ఉన్న రోడ్డులో కొంత భాగం ప్రయివేటు స్థలం ఉంది. 40 అడుగుల రోడ్డు సాఫీగా వేయాలంటే తమకు పరిహారం ఇవ్వాలని ఏడు కుటుంబాలకు చెందిన వారు అధికారులకు నివేదించారు. అప్పట్లో ఆ ప్రాంతానికి చెందిన మాజీ కౌన్సిలర్ దాచర్ల రమణయ్య విజ్ఞాపన మేరకు ఆనాటి కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఆ ఏడు కుటుంబాలకు పరిహారం ఇప్పించేట్లు ఒప్పందం కుదిర్చారు. రోడ్డు వేయడానికి వారి సొంత స్థలం ఇస్తున్నందున వారికి రూ.1.2 కోట్లు హ్వపరిహారం ఇచ్చేలా ఒప్పించారు. ఈ లోపు 2019 ఎన్నికల కోడ్ రావడంతో పరిహారం చెల్లింపు నిలిచిపోయింది. రోడ్డు పనులు ఆగిపోయాయి. కొత్తపట్నం బస్టాండ్ నుంచి పోతురాజు కాల్వ వరకు రోడ్డును విస్తరించి మధ్యలో డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని రూ.1.55 కోట్లతో టెండర్లు పిలిచారు. రోడ్డు విస్తరణకు ఆరంభంలో కొంతమంది అభ్యంతరం తెలపడం, వారి సొంత స్థలాలు ఇచ్చేందుకు ఒప్పుకోకపోవడంతో కమ్మపాలెం ఎన్‌టి రామారావు బొమ్మ నుంచి కాస్త ముందుకు కొంత రోడ్డును విస్తరించి సిమెంటు రోడ్డును వేశారు. మిగతా పనులు వదిలేశారు. ఈ రోడ్డు అర్థాంతరంగా ఆగిపోయింది. ఈ రోడ్డును కూడా రెండు పార్టులుగా చేసి కాంట్రాక్టర్ పనులు చేశాడు. ఒక పార్టు మాత్రమే పూర్తయ్యింది. రెండో వైపు నిలిచిపోయింది. ఆరంభం నుంచి చివరి వరకు ఎక్కడా రోడ్డు పూర్తిస్థాయిలో నిర్మాణం జరగలేదు. ఇది కూడా దాదాపు కిలోమీటరు పొడవు రోడ్డు. ఈ రోడ్డు పనులు చేస్తారో... చేయరో అనే చర్చ ఆ ప్రాంత ప్రజల్లో నెలకొని ఉంది. అర్థాంతరంగా పనులు నిలిపివేయడంతో జన సంచారానికి, వాహనాల రాకపోకలకు ఆటంకంగా ఉంది. మిరియపాలెం సెంటర్ నుంచి పాత కూరగాయల మార్కెట్ వరకు ఉన్న ట్రంకురోడ్డును వన్‌వే చేశారు. అదే క్రమంలో మస్తాన్ దర్గా నుంచి కొత్తపట్నం బస్టాండ్ రోడ్డును కూడా వన్‌వేగా మార్చారు. కొత్తపట్నం, కొప్పోలుతో పాటు కొత్తపట్నం బస్టాండ్ పరిసర ప్రాంతాల నుంచి నగరంలోకి వచ్చే వాహనాలు వన్‌వే కారణంగా చాలా దూరం చుట్టూ తిరిగి నగరంలోకి రావాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తపట్నం బస్టాండ్ నుంచి దశరాజుపల్లికి వెళ్లే రోడ్డులో పోతురాజు కాలు వరకు రోడ్డును విస్తరించాలని, శ్రీనివాసమహల్ నుంచి కరవది డొంక వరకు ఉన్న మినిబైపాస్ రోడ్డును సిమెంటు రోడ్డుగా మార్చాలని గతంలో ప్రణాళికలు రూపొందించారు. ఈ రెండు రోడ్లూ పూర్తయితే కొత్తప ట్నం వైపు నుంచి నగరంలోకి వచ్చే వాహనాలు కమ్మపాలెం మీదుగా కరవది డొంకను తాకుతూ మినీ బైపాస్ గుండా అద్దంకి బస్టాండ్ సెంటర్‌కు, పాత మార్కెట్ సెంటర్‌కు చేరుకుంటా యి. దీంతో వన్ వేల కారణంగా ఏర్పడిన ఇబ్బందులు తొలగిపోతాయి. ప్రస్తుతం మినీ బైపాస్ రోడ్డు పనులు, కమ్మపాలెం రోడ్డు పనులు పూర్తిగా నిలిచిపోవడం, అరకొరగా పనులు జరగడంతో ఆ రోడ్లు ఎవరికీ ఉపయోగపడకపోగా ఆ ప్రాంత ప్రజలకు, ఆ రోడ్ల మీద వెళ్లే వాహనదారులకు ఇబ్బందికరంగా మారా యి. వర్షాకాలం మరింత ఇబ్బంది గా అక్కడ పరిస్థితులు తయార య్యాయి. ఎక్కడ రోడ్డు ఉందో.. ఎక్కడ రోడ్డు లేదో నీళ్లలో అర్థంకాక ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి నెలకొంది.

# హేతుబద్దంగా లేని ఆస్తి పన్ను బిల్లు

## సామాన్య వినియోగదారుడికి గుదిబండ - డా.యం సురేష్ బాబు , అధ్యక్షులు - డా. యం . విరూపాక్ష రెడ్డి, గౌరవ అధ్యక్షులు, ఫెడరేషన్ ఆఫ్ అనంతపురం డిస్ట్రిక్ట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్

**అనంతపురం, డిసెంబర్ 23 (ప్రజాపాలన) :** ఏపీలో ఆస్తి పన్ను చట్టానికి సవరణ చేశారు. 2021-22 నుంచి రిజిస్ట్రేషన్ విలువ ఆధారంగా ఆస్తి పన్ను లెక్కించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర పురపాలక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వం ఇప్పటివరకు ఏడాది అద్దె ప్రాతిపదికన ఆస్తి పన్నును లెక్కిస్తోంది. ఇకపై రిజిస్ట్రేషన్ విలువ సవరించిన ప్రతిసారి ఆ మేరకు ఆస్తి పన్ను పెరగనుంది. రిజిస్ట్రేషన్ విలువ ఆధారిత పన్ను 10 శాతం కంటే ఎక్కువ ఉంటుందని ప్రభుత్వం వెల్లడించింది. కాగా, కొత్తగా సవరించిన మేరకు ధార్మిక, విద్య, వైద్య, సాంస్కృతిక కట్టడాలకు ఆస్తి పన్ను మినహాయించారు. సైనికులు, మాజీ సైనికుల గృహాలకు కూడా ఆస్తి పన్ను నుంచి వెసులుబాటు కల్పించారు. 375 చదరపు అడుగుల లోపు భవనాలకు వార్షిక ఆస్తిపన్ను రూ.50గా నిర్ధారించారు. అంతేకాదు, భవన నిర్మాణ శైలి ఆధారంగా ఆస్తి విలువ ఖరారు చేయనున్నారు. ఆర్ సీసీ, రేకులు, పెంకులు, నాపరాళ్లు, పూరిళ్లకు వర్గీకరణ ఆధారంగా ఆస్తి పన్ను నిర్ణయించనున్నారు. ఆస్తి పన్ను నిర్ధారించే క్రమంలో అక్రమ కట్టడాలకు 25 నుంచి 100 శాతం జరిమానా విధించనున్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పన్నులు పెంచుకుటూ పోతోంది. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ.. అవకాశం లేకపోయినా అదనుహో చూసుకుని మరీ పెంచుకుటూ పోతోంది. పెట్రోల్ నుంచి టోల్ చార్జీల వరకూ కొత్త కొత్త ఆలోచనలు చేసిన ఏపీ సర్కార్. ఈ సారి ఆస్తుల మీద కన్నేసిం ది. ఆస్తి పన్నును అలాగే ఉంచడం కాదు. వాటి విలువతో పాటు పెంచుకుంటూ పోవాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆస్తిపన్ను చట్టానికి సవరణ చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి ఆస్తి పన్నును రిజిస్ట్రేషన్ విలువ ఆధారంగా నిర్ధారిస్తారు. ప్రస్తుతం ఏడాది అద్దె విలువ ప్రాతిపదికన ఆస్తి పన్ను లెక్కింపు జరుగుతోంది.మార్చిన విధానం ప్రకారం రిజిస్ట్రేషన్ విలువలను సవరించిన ప్రతి సారీ ఆస్తి పన్ను పెరుగుతుంది. పెంపుదల కూడా భారీగా ఉండనుంది. ఇప్పటి వరకూ రెండు వేల వరకూ పన్నుకట్టే వాళ్లు, ఇక ముందు వివిధ అంచనాలు వేసిన తర్వాత కనీసం పది వేల వర కూ కట్టాల్సిన రావొచ్చన్న అంచనా లు వినిపిస్తున్నాయి. అయితే పన్నుల మదింపులోనూ. చాలా నిబంధనలు ఉన్నాయి. ఈ పన్నుల పెంపు ద్వారా. కనీసం తొమ్మిదిహా వందల కోట్లు అయినా అదనపు ఆదాయాన్ని ప్రజల వద్ద నుంచి పిండుకోవాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లుగా తెలుస్తోంది.ఇప్పటికే రోడ్ల కోసం అంటూ పెట్రోల్ పై సర్ చార్జీ వేశారు. టోల్ చార్జీలు వసూలుకు నిర్ణయం ప్రకటించారు. మార్చి నెల నుండి అమలు చేయడం ప్రారంభించనున్నారు. వైసీపీ సర్కార్ వచ్చిన తర్వాత, ప్రతీ అంశంలోనూ పన్నులు పెంచారు. నేరుగా సామాన్యుడి రోజు వారీ జీవన ప్రమాణాలపై ప్రభావం చూపేలాంటివే. ప్రజా వ్యతిరేకత వస్తుందనే ఆలోచనను ప్రభుత్వం అసలు పెట్టు కోవడం లేదు. ప్రస్తుతం గడవాలంటే తప్పదన్నట్లుగా పన్నులు పెంచుకుం టూ పోతున్నారు. హోకరోనా పుణ్య మా అని చాలామంది ప్రైవేటు ఉద్యోగులకు ఉద్యోగాలు లేకుండా పోయాయి, వ్యాపారాలు అంతంత మాత్రమే, వారు వీరు అనికాకుండా అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెంచిన ఆస్తి పన్ను ఉపసంహరించుకోవాలి అని ఫెడరేషన్ ఆఫ్ అనంతపూర్ డిస్ట్రిక్టు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎం. సురేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ , కార్యదర్శి శ్రీ బాయినేనిహో నాగేంద్ర ప్రసాద్ గౌరవ అధ్యక్షులు విరూపాక్ష రెడ్డి, శ్రీ సత్యనారా యణ, లక్ష్మి గార్గేయిని దేవి, దేవి రమణ ప్రియ డిమాండ్ చేస్తున్నారు.

# లింగమనేని... ఇప్పుడు మేఘా

విజయవాడ, డిసెంబర్ 23, (ప్రజాపాలన) : రాజకీయాలే కాదు.. స్నేహాలు కూడా అవసరానికి తగిన విధంగా మారిపోతూ ఉంటాయి. ఎక్కడ ఎప్పటికి ఎలాంటి అవసరం ఉంటుందో.. అప్పటికి అలా వ్యవహరించడం రాజకీయ నేతల లక్షణం. వాస్తవానికి రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరని అంటారు. ఇప్పుడు స్నేహాల్లోనూ ఇలాంటి వ్యవహారమే తెర మీదికి వచ్చింది. జనసేనాని పవన్ కళ్యాణ్.. పార్టీ ప్రారంభం నుంచి ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ లింగమనేని ఎస్టేట్స్ అధినేత లింగమనేని రమేష్‌తో స్నేహంగా ముందుకు సాగారు. పార్టీకి అవసరమైన నిధుల సేకరణ, పార్టీ కార్యాలయం ఏర్పాటు.. మౌలిక సదుపాయాలు.. అతిథులు ఎవరైనా వస్తే.. చూసుకునే బాధ్యతలను సంపూర్ణంగా లింగమనేని అధినేత చూసుకున్నారు. ఆఖరుకు మీడియా సమావేశాలు నిర్వహించినా.. పార్టీ తరఫున ప్రచారం చేసుకున్నా.. లింగమేనని నుంచి నిధులు అందాయనేది వాస్తవం. దీనివెనుక లింగమనేని రమేష్ ఆశించిన ప్రయోజనం ఏముందో తెలియదు కానీ.. గత ఏడాది ఎన్నికల వరకు కూడా ఈ బంధం కొనసాగింది. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత జనసేనాని గ్రాఫ్ తగ్గుతూ వచ్చింది. దీంతో లింగమేనని రమేష్ కూడా ఖర్చులు తగ్గించుకుంటూ వచ్చారు. అందుకే మీడియా సమావేశాలు నిర్వహించినా మొక్కుబడిగానే వ్యవహరిస్తున్నారు. గతంలో మాదిరిగా అట్టహాసంగా ఎలాంటి ఏర్పాట్లూ చేయడం లేదు. ఇదిలా వుంటే.. ఇప్పుడు ప్రముఖ ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ మేఘా అధినేత కృష్ణారెడ్డితో జనసేనాని పవన్ కల్యాణ్ స్నేహం మొదలైందని అంటున్నారు.

తాజాగా కృష్ణా జిల్లాలోని డోకిపర్రులో కృష్ణారెడ్డి నిర్మించిన వెంకటేశ్వర స్వామి దేవా లయంలో పవన్ కల్యాణ్ కనిపిం చారు. అది కూడా వ్యక్తిగత పర్యట నేమీ కాదు.. పక్కన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇంచార్జ్ నాదెండ్ల మనోహర్ కూడా ఉన్నారు. డోకిపర్రులో కృష్ణారెడ్డి స్వయంగా తన నిధులతో వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించారు. దీనిని దర్శించుకునేందుకు పవన్ కల్యాణ్ వెళ్లడం రాజకీయంగా ఆసక్తిని రేపింది. ఇక్కడ జరుగుతోన్న బ్రహ్మోత్సవాలకు వచ్చిన పవన్‌కు కృష్ణారెడ్డి ఫ్యామిలీ ఎంతో సాదారంగా స్వాగతం పలికింది. వాస్తవానికి మేఘా కంపెనీ రాష్ట్రంలో పోలవరం (ప్రాజెక్టులో కొంత భాగం) పనులు చేపట్టింది. దీనిలో అవినీతి జరిగిందని గతంలో పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఇక, ఇప్పుడు కూడా పోలవరంపై ఆయన అసంతృప్తితోనే ఉన్నారు. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ అనూహ్యంగా ప్రాజెక్టు నిర్మాణ సంస్థ అధినేత ఆతిథ్యాన్ని స్వీకరించడం, ఆయన నిర్మించిన దేవాలయాన్ని దర్శించడం వంటివి ఖచ్చితంగా రాజకీయంలో భాగమేనని అంటున్నారు. అంటే.. ప్రత్యక్ష రాజకీయం కన్నా.. పరోక్ష రాజకీయం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు పరిశీలకులు. పార్టీకి ఫండ్ రూపంలోనో.. మరో ఇతరత్రా రూపంలో మేఘా కృష్ణారెడ్డి సాయం చేసే అవకాశం ఉందని. ఇప్పుడున్న పరిస్థితి తనకు కూడా అవసరం కనుక, పవన్ కల్యాణ్ లింగమనేనిని పక్కన పెట్టి.. మేఘాతో జతకట్టారని అంటున్నారు రాజకీయ పండితులు. మరి దీనిపై పవన్ ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి.

# తిరుపతి అందరికీ ప్రతిష్టాత్మకమే

తిరుపతి, డిసెంబర్ 23, (ప్రజాపాలన) : ఇప్పటి దాకా చూసుకుంటే తిరుపతి ఉప ఎన్నికలో వైసీపీ విజయం ఖాయం. అనూహ్య పరిణామాలు జరిగితే మెజారిటీ ఏమైనా తగ్గుతుందేమో కానీ ఫ్యాన్ నీడ నుంచి తిరుపతి ఎంపీ సీటుని వేరు చేసే సీన్ ఏపీలో మరో పార్టీకి లేదు అన్నది నిజం. అయితే తిరుపతి లో గెలిచినా కూడా జగన్ కి కొత్త తలనొప్పులు అనేకం వస్తాయట. దాని మీదనే ఇపుడు వైసీపీలోనూ ఒక ఆసక్తికరమైన చర్చ సాగుతోందిట. తిరుపతిలో బీజేపీ దూకుడు అంతా కూడా సెకండ్ ప్లేస్ కోసమన్నది అందరికీ తెలిసిందే. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కేవలం 16 వేల ఓట్లను తెచ్చుకుని నోటా కంటే 9 వేల ఓట్ల తేడాతో వెనకబడిన బీజేపీకి ఇప్పటికిపుడు గెలుపు అంటే అది అందని పండే మరి. బీజేపీ లక్ష్యం ఏపీలో ఒక్కటే. అది తెలుగుదేశం పార్టీని మూడవ స్థానానికి నెట్టేసి తానే అసలైన ప్రధాన ప్రతిపక్షం అని నిరూపించుకోవడం. దాని కోసమే బీజేపీ తెగ దూకుడు చేస్తోంది. తెలుగుదేశానికి తిరుపతిలో బీజేపీ కంటే ఎక్కువగానే బలం ఉంది. గత ఎన్నికల్లో దాదాపుగా అయిదు లక్షల ఓట్లు ఆ పార్టీకి వచ్చాయి. అయితే ఏడాదిన్నరగా టీడీపీ డల్ గా ఉంది. పార్టీ తరఫున కూడా పెద్దగా కార్యక్రమాలు ఏవీ లేవు. గత పది నెలలుగా చంద్రబాబే హైదరాబాద్ ను వీడి రాలేదు. ఇక పార్టీ నాయకులు అయితే ఏ మాత్రం చురుగ్గా లేరు. దాంతో ఉప ఎన్నికల హడావుడి టీడీపీలో పెద్దగా కనిపించకపోవడమే బీజేపీకి కొత్త హుషార్ తెస్తోందిట. ఇక బీజేపీకి ప్లాన్ ఏ, ప్లాన్ బీ కూడా ఉన్నాయట. ప్లాన్ ఏ అయితే తెలుగుదేశాన్ని తోసి ముందుకు దూసుకుపోవడం. ఆ విధంగా ఆ పార్టీని ఏపీలో సోదిలో లేకుండా చేస్తామని భయం పుట్టించడం, తద్వారా టీడీపీ క్యాడర్ ని తమ వైపుగా ఆకట్టుకోవడం. అయితే బీజేపీ అనుకుంటున్నట్లుగా రెండవ ప్లేస్ లోకి వచ్చినపుడే ఇవన్నీ సాధ్యపడతాయి. కానీ బీజేపీ ఎంత ఎగిరినా గత పదహారు వేలకు మరో పదహారు వేలు మాత్రమే ఓట్లు రాబట్టి చతికిలపడితే, మూడవ స్థానానికే పరిమితం అయితే సంగతేంటన్నది కూడా ప్రశ్నగా ఉంది. దానికి సమాధానమే ప్లాన్ బీ గా కమలనాధులు ముందుకు తెస్తారట. ఒకవేళ తాను అనుకున్నట్లుగా తిరుపతి ఉప ఎన్నికలో పెర్ఫార్మెన్స్ బీజేపీ ఇవ్వకపోతే ఏపీలో రెండు ప్రధాన పార్టీలైన టీడీపీ వైసీపీలతో బీజేపీ పొత్తుకు రెడీ అవుతుందిట. అపుడు కూడా పై చేయి తనదేలా ఉండేలా చూసుకుంటూ బేరాలకు దిగుతుందిట. ప్లాన్ బీకి బాబు రెడీ అయినా కూడా మునుపటి మాదిరిగా జూనియర్ పార్టనర్ గా ఉండేందుకు మాత్రం బీజేపీ ఒప్పుకోదనే అంటున్నారు. ఇక వైసీపీ రెడీ అయినా పొత్తుకు కమలానికి అభ్యంతరం ఉండదని అంటున్నారు. సరిగ్గా ఇక్కడే కొత్త తలనొప్పులు జగన్ కి మొదలవుతాయని అంటున్నారు. బీజేపీ సెకండ్ ప్లేస్ లో ఉంటే కాషాయ రెపరెపలతో రానున్న మూడేళ్ల కాలమంతా ఏపీని డైరెక్ట్ గా ఊపేస్తుంది. మూడవ స్థానంలో ఉంటే పొత్తుల పేరిట ఒత్తిడి తెచ్చి రాజకీయ బ్లాక్ మెయిల్ కి దిగే చాన్స్ ఉంది. ఇక మరోవైపు టీడీపీ బీజేపీ జనసేన కలిసినా అది జగన్ కి ఇబ్బందే. అలా కాదు తనకు పొత్తుల ఆహ్వానం అందించినా కూడా మరో రకమైన ఇబ్బందే. మొత్తానికి తిరుపతి ఉప ఎన్నికల తరువాత బీజేపీ ఏ ప్లాన్ తో ముందుకువస్తుందోనని వైసీపీ శిబిరం తెగ కలవరపడుతోందిట. అంటే తిరుపతి ఉప ఎన్నికలో వైసీపీ గెలిచినా కూడా ఆనందం అసలు ఉండదు అన్న మాట.



# ప్రచారం సరే.. ఆచరణ ఎక్కడ

విజయనగరం, డిసెంబర్ 23, (ప్రజాపాలన) : విజయనగరం జిల్లాలో జగనన్నతోడు పథకం ప్రచారం కోటలు దాటుతున్నా లక్ష్యం మాత్రం గడపదాటడం లేదు. ప్రభుత్వ ఇస్తామన్న రూ.10వేల రుణం కోసం కళ్లు కాయలు కాసేటట్టు చూస్తున్నామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పథకం ప్రారంభించి 25 రోజులు కావస్తున్నా నేటికీ లక్ష్యం ఆమడదూరంలోనే ఉంది. పనంతా గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లపై వదిలేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని సంక్షేమ శాఖల అధికారులు చెబుతుండగా, అబ్బబ్బే అంతా తామే చూసుకుంటున్నామని డిఆర్‌డిఎ అధికారులు చెప్తున్నారు. కారణం ఏదైనా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న జగనన్నతోడు లబ్ధిదారులకు అందని ద్రాక్షలా ఉంది. చిరువ్యాపారులను ప్రోత్సాహిస్తూ గత నెల 25న జగనన్న తోడు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన విషయం విధితమే. ఈ పథకం కింది లబ్ధిదారులకు రూ.10వేల బ్యాంకు రుణం ఇవ్వనున్నారు. దీనిపై వడ్డీ ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ విషయమై తగిన ప్రచారం లేకపోవడంతో మిగిలిన పథకాల మాదిరిగా సబ్సిడీ ఉంటుందని భావించిన చిరువ్యాపారులు ఇబ్బడిముబ్బుడిగా దరఖాస్తులు చేసుకున్నారు. కాలం గడుస్తున్నా రుణాలు మంజూరు కాకపోవడం, పైగా ప్రభుత్వ సబ్సిడీ లేదని ఇప్పుడిప్పుడే తెలుస్తుండడంతో చాలా మంది తమ దరఖాస్తులను ఉపసంహరించుకున్నారు. చివరకు జిల్లా వ్యాప్తంగా 25,995 దరఖాస్తులు మాత్రమే మిగిలాయి. వీరికి రుణాలు ఇప్పించడంలో అధికార యంత్రాంగం విఫలమైంది. ఇప్పటికీ వెయ్యి మందికి మించి రుణాలు అందకపోవడమే ఇందుకు నిదర్శనం. జిల్లాలో చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులే ఎక్కువ. ఏటేటా సకాలంలో వర్షాల్లేక ఇతర ప్రాంతాల్లో చిరువ్యాపారాల కోసం వెళ్లినవారు అనేక మంది ఉన్నారు. వారికి ఆయా ప్రాంతాల్లో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు ఉండే పరిస్థితి లేదు. ఇలాంటి పరిస్థితిలో ఉన్న వారంతా తమ సొంతూళ్లలోనే దరఖాస్తులు చేసుకున్నారు. కానీ, వారు నివాసం ఉండే ప్రాంతాల్లో బ్యాంకు అకౌంట్లు ఉన్నాయి. పనంతా తామే చూసుకుంటున్నామంటున్న డిఆర్‌డిఎ, వెలుగు సిబ్బంది జగనన్నతోడు దరఖాస్తులను లబ్ధిదారుల స్థిరనివాస ప్రాంతంలోని బ్యాంకులకు కాకుండా సర్వీస్ బ్యాంకులకు పంపేసినట్టు సమాచారం. దీంతో తమ వద్ద బ్యాంకు అకౌంట్ ఉన్నప్పటికీ దరఖాస్తుదారు చిరునామా స్థానికంగా లేకపోవడం వల్ల తాము ఇవ్వలేమంటూ పెండింగ్‌లో పెడుతున్నారు. ఒకటీ అర బ్యాంకులు ఇలా ముందుకు వచ్చినప్పటికీ బ్యాంకు డాక్యుమెంటేషన్‌పై సచివాలయ సిబ్బందికి పెద్దగా అవగాహన లేదు. అంతా తామే చేస్తున్నామంటున్న వెలుగు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తే ఆదిలోనే బ్యాంకుల్లో ఎదురౌతున్న ఇబ్బందులు ఉన్నతాధికారుల దృష్టికి వచ్చేవి. ఇలాంటి సమస్యలతో పది రోజుల క్రితం వరకు పడకేసింది. దీంతో, అప్రమత్తమైన జిల్లా కలెక్టర్ వారం రోజుల క్రితం ఆఘమేఘాలపై జగనన్న తోడు అమలుకు ప్రత్యేక సమావేశం నిర్వహించిన విషయం విధితమే. జెసి, అసిస్టెంట్ కలెక్టర్, ఐటిడిఎ పిఒ, సబ్–కలెక్టర్, ఆర్‌డిఒ, డిపిఒ, డిఎల్‌పిఒ తదితరులను నియోజకవర్గ అధికారులుగా నియమించారు. దీంతో, వారంతా ప్రస్తుతం పథకం అమలుపై దృష్టిసారించినప్పటికీ తొలుత పథకంపై ప్రచార లోపం మొదలుకుని బ్యాంకులు, అధికారుల మధ్య జరిగిన సమన్వయ లోపం నేటికీ ఆటకంగానే ఉంది.

# ఇళ్లకే పరిమితమవుతున్న తెలుగు తమ్ముళ్లు



విజయవాడ, డిసెంబర్ 23, (ప్రజాపాలన) : టీడీపీని పుంజుకునేలా చేయాలని పార్టీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు ఎంత ప్రయత్నిస్తున్నా ఎక్కడో బెడిసి కొడుతోందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఇటీవల కాలంలో పార్టీ పార్లమెంటరీ పదవులు ఇచ్చారు. అదే సమయంలో పార్టీ రాష్ట్ర నాయకత్వంలోనూ కొత్త వారిని నియమించారు. పార్టీ పొలిట్ బ్యూరోలోనూ కొత్తవారికి అవకాశం ఇచ్చారు. కానీ, వారంతా ఎక్కడా బయటకు రాకపోవడం గమనార్హం. పార్టీలో పాత నేతలే పలు కార్యక్రమాలకు హాజరు అవుతున్నారని.. కొత్తవారు బయటకు రావడం లేదని చెబుతున్నారు. దీంతో పార్టీ పుంజుకుంటుందా ? లేదా ? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక, పాత నేతల్లోనూ చాలా మంది బయటకు రావడం లేదు. వచ్చినా ఫొటోలు, మీడియా బైట్‌లకు ప్రాధాన్యం ఇచ్చి తమ ఇళ్లకు వెళ్లిపోతున్నారు. గతంలో మీడియా చర్చల్లో మంత్రులు, సీనియర్ నేతలు ఎక్కువుగా పాల్గొని బలంగా వాయిస్ వినిపించేవారు. ఇప్పుడు పట్టాభి, గన్ని ఆంజనేయులు లాంటి కొందరు నేతలు మాత్రమే మీడియా చర్చల్లో ఎక్కువుగా కనిపిస్తున్నారు. ఇక పార్టీ పుంజుకునే పరిస్థితి వస్తోందని భావిస్తున్నప్పుడల్లా అసెంబ్లీ జరుగుతోంది. అదేం ఖర్మో తెలియదుకానీ.. అధికార పార్టీ దూకుడుతో చంద్రబాబు టార్గెట్ అవుతున్నారు. ఫలితంగా పార్టీ తరఫున కార్యక్రమాలు నిర్వహిం చినా కార్యకర్తలు డుమ్మా కొడుతు న్నారు. ఇక, కొందరు తమకు పదవులు ఇవ్వలేదని.. మరి కొందరు తమకు ఉన్న పదవులు తీసేసి ప్రాధాన్యం లేని పదవులు ఇచ్చారని.. ఇలా అలిగి పార్టీకి దూరంగా ఉంటున్నారు. మొత్తంగా చూస్తే పార్టీలో అన్ని జిల్లాలలోనూ శూన్యత కనిపిస్తోంది. మొన్న పదవులు వచ్చిన కొత్త వారిలో ఎవ్వరూ జనాల్లో పట్టున్న నేతలు కారు. కొత్త నేతలకు, యువతకు పదవులు ఇవ్వాలనుకుంటే దూకుడుగాను, పార్టీ తరపున బలంగా కౌంటర్లు ఇచ్చే వారికి పదవులు ఇవ్వాలే కాని పేరుకు చివర పదవులను అలంకరించుకునే వారికి ఎందుకన్న విమర్శలు, అసంతృప్తులు వ్యక్తమవుతున్నాయి. ఇక పేరుకు 25 మందికి పార్లమెంటరీ పార్టీ పగ్గాలు ఇచ్చినా వీరిలో గుంటూరులో బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం, ఏలూరులో ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం, శ్రీకాకుళం, నరసారావుపేట ఇలా ఓ ఏడెనిమిది పార్లమెంటరీ స్థానాల్లో మాత్రమే పార్టీ కార్యక్రమాలు జరుగుతున్నాయే తప్ప మిగిలిన వారు పేరుకు చివర బోర్డులు పెట్టుకుని కాలక్షేపం చేస్తున్నారు. చంద్రబాబు దూరదృష్టితో కొత్తవారికి అవకాశం ఇచ్చినా.. వారిలో చాలా మంది అసమర్థులు కావడం, పార్టీ కోసం ముందుకు రాకపోవడంపై సర్వత్రా విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఏదేమైనా పార్టీ కష్టాల్లో ఉన్న వేళ పదవులు వచ్చిన వారు కూడా ఉపయోగించు కోలేకపోతుండడంతో చంద్రబాబు వ్యూహంఅంతగా సక్సెస్‌కాలేదనే చెప్పాలి.

# మన్యంలో చలి తీవ్రత



విశాఖపట్నం డిసెంబర్ 23, (ప్రజాపాలన) : రాష్ట్రంలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మధ్య భారతం నుంచి వీస్తున్న చలిగాలులతో సాధారణం కంటే 4.5 డిగ్రీల సెల్సియస్ తక్కువ ఉష్ణోగ్రత నమోదు అవుతున్నాయి. విశాఖ సిటీ లో రెండేళ్లలో అత్యల్పంగా 13.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వుంది. విశాఖ మన్యంలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అరకులోయ లో 11 డిగ్రీల సెల్సియస్, పాడేరు12, మినుములూరు 10.5, డల్లాపల్లి మోదపల్లి 9.2, చింతపల్లిలో 6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. మరో నాలుగు రోజుల పాటు ఈ చలితీవ్రత కొనసాగనుంది.

# అయ్యన్నకు శిష్యుడి నుంచే తలనొప్పి



విశాఖపట్టణం, డిసెంబర్ 23, (ప్రజాపాలన) : విశాఖ జిల్లా రాజకీయాల్లో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సీనియర్ మోస్ట్ నేత. పెళ్ళి కాకుండానే మంత్రి అయిన రికార్డు ఆయన సొంతం. తెలుగుదేశం పార్టీలో పాతికేళ్ల వయసులోనే చేరి అన్న ఎన్టీఆర్ ఆశీస్సులతో డైరెక్ట్ గా ఎమ్మెల్యేగా చట్ట సభలో ప్రవేశించిన చరిత్ర అయ్యన్నపాత్రుడిది. నిజానికి ఆయనది నాలుగు పదుల రాజకీయ జీవితం. చంద్రబాబు కంటే తానే టీడీపీలో సీనియర్ ని అని గర్జించే అయ్యన్న ఇప్పటికి ముచ్చటగా మూడు సార్లు నర్సీపట్నంలో ఓటమి పాలు అయ్యారు. అయ్యన్నపాత్రుడు హవాకు తొలిసారి బ్రేకులు పడింది 1989 ఎన్నికల్లో. ఆ ఎన్నికల్లో మొదటిసారిగా టీడీపీకి నర్సీపట్నం చేజారింది. ఆ తరువాత మళ్ళీ చూస్తే 2009 ఎన్నికల్లో ఓటమి ఆయనను పలుకరించింది. అయితే ఈ రెండు ఓటముల కంటే దారుణమైనది 2019 ఎన్నికల్లో ఓటమి. ఏకంగా పాతిక వేల పై చిలుకు ఓట్ల తేడాతో అయ్యన్నపాత్రుడు మాజీ ఎమ్మెల్యే అయిపోయారు. మొదటి రెండు సార్లు రెండు మూడు వేల ఓట్ల తేడా వస్తే ఈసారి మాత్రం ఫలితం గట్టిగా దెబ్బకొట్టింది. పైగా పాతవారు ఇద్దరూ వేవ్‌లో గెలిచిన నేతలు. ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ కి జగన్ వేవ్ తో పాటు పదునైన వ్యూహాలు కూడా ఉన్నాయి. పైగా ఆయన అయ్యన్నపాత్రుడుకు ఒకప్పటి శిష్యుడు కూడా. అయ్యన్నపాత్రుడు రాజకీయాన్ని సొంతం చదివేసిన ఘనుడు తాజా ఎమ్మెల్యే ఉమా శంకర్. ఇక అయ్యన్నపాత్రుడు వృద్ధాప్యంలో ఉన్నారు. ఆయన వచ్చే ఎన్నికల నాటికి డెబ్భైకి చేరువ అవుతారు. ఇక ఆయన కుమారుడు విజయ్ పాత్రుడు ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని అంటున్నారు. అయ్యన్నతో ఉన్న వారంతా ఇపుడు విజయ్ ని చూసి పక్కకు తప్పుకునే సీన్ ఉంది. అయ్యన్న పాలిటిక్స్ వేరు, కొడుకు తీరు వేరు అన్నదే వారి భావన. ఇలాంటి వారిని పసిగట్టి టీడీపీ పని పట్టేస్తున్నారు ఎమ్మెల్యే ఉమాశంకర్. ఇక ఆయనకు అయ్యన్నే ధీటుగా నిలవలేకపోయారు అన్నది 2019 ఎన్నిక నిరూపించింది. ఇపుడు కొడుకు పోటీ చేస్తే తట్టుకోవడం కష్టమేనని అంటున్నారు. ఇక ఉమాశంకర్ తాను సుదీర్ఘకాలం రాజకీయం చేయడానికి కావాల్సిన ఆయుధాలు అన్నీ రెడీ చేసి పెట్టుకున్నారు. 2019 లా 2024 ఉండదు అని ఆయనకూ తెలుసు. అందుకే టీడీపీని వీక్ చేసే పనిలో పడ్డారు. ఇక ఎప్పటికపుడు అయ్యన్నపాత్రుడుకు కౌంటర్లు వేయడమే కాదు, టీడీపీని నైతికంగా దెబ్బతీస్తూ దూకుడు రాజకీయమే చేస్తున్నారు. ఒకనాడు అయ్యన్నపాత్రుడు చేసిన పాలిటిక్స్ నే ఇపుడు శిష్యుడు కూడా అమలు చేస్తూండడంతో పూర్తిగా వెనకాడిపోవడం అయ్యన్న వంతు అవుతోంది. వచ్చే ఎన్నికల్లో విజయ్ పాత్రుడు ఓడిపోతే మాత్రం రాజకీయంగా అయ్యన్నపాత్రుడు ఫ్యామిలీ కథ ముగిసినట్లేనని అంటున్నారు.

# ఇంకా ఆశలతో సిద్ధప్ప



బెంగళూర్, డిసెంబర్ 23 (ప్రజాపాలన) : కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఇంకా పదవి పై ఆశ పోలేదు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే తానే ముఖ్మమంత్రి కావాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. ఈ విధమైన సంకేతాలను ఇప్పటికే సిద్ధరామయ్య అధిష్టానానికి ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సిద్ధరామయ్య ఇవే తన చివరి ఎన్నికలని ప్రకటించారు. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామాలతో సిద్ధరామయ్య యూటర్న్ తీసుకున్నారు. ప్రస్తుతం బీజేపీ అధికారంలో ఉంది. వచ్చే ఎన్నికల నాటికి యడ్యూరప్పకు పార్టీలో ప్రాముఖ్యత ఉండదు. దీంతో యడ్యూరప్ప లేని బీజేపీ పెద్దగా ప్రభావం చూపలేదని సిద్ధరామయ్య అంచనా వేస్తున్నారు. మరోవైపు జనతాదళ్ ఎస్ కూడా పూర్తిగా దెబ్బతినింది. జేడీఎస్‌కు పట్టున్న ప్రాంతాల్లో సయితం క్యాడర్ లేకుండా పోయింది. వరస ఓటములతో ఆ పార్టీ డీలా పడింది. ఇది తనకు కలసి వచ్చే అంశంగా సిద్ధరామయ్య భావిస్తున్నారు. మరోవైపు పీసీసీ అధ్యక్షుడిగా డీకే శివకుమార్ ను నియమించినా సిద్ధరామయ్య తన పని తాను చేసుకుపోతున్నారు. తన వర్గాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏ ఎన్నిక జరిగినా తన మార్కు ఉండేలా సిద్ధరామయ్య జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తాను ఇంకా రాజకీయాల్లో కొనసాగుతానన్న సంకేతాలను బలంగా పంపుతున్నారు. డీకే శివకుమార్ కంటే తానే సమర్థుడనని ప్రతి ఘటనలో సిద్ధరామయ్య నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే అధిష్టానం సిద్ధరామయ్యను జాతీయ రాజకీయాల్లోకి తీసుకెళ్లాలని యోచిస్తుంది. డీకే శివకుమార్ వర్గం సయితం సిద్ధరామయ్యను రాష్ట్ర రాజకీయాల నుంచి తప్పించాలని చూస్తుంది. ఇందుకు మల్లికార్జున ఖర్గే, వీరప్ప మొయిలీ వంటి నేతలు సహకరిస్తున్నారు. అయినా సిద్ధరామయ్య మాత్రం తాను జాతీయ రాజకీయాల్లోకి వెళ్లేది లేదని స్పష్టం చేస్తున్నారు. శక్తికి మించిన ఆశలు తనకు లేవని పదే పదే చెబుతున్నారు. మొత్తం మీద మరోసారి సిద్ధరామయ్య ముఖ్యమంత్రి కావాలని బలంగా కాంక్షిస్తున్నారు.

# 'ఏకే' రీమేక్ డైరెక్టర్ సాగర్ మరో హరీష్ అవుతాడా..?



టాలీవుడ్ స్టార్ హీరోలలో ఒకరైన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సినిమా చేసే అవకాశం కోసం ప్రతి దర్శకుడు ఎదురు చేస్తుంటారు. ఇక పవన్ కళ్యాణ్ కూడా కెరీర్ స్టార్టింగ్ నుంచి అగ్ర దర్శకుల వెనుక పరుగులు తీయకుండా తనకు కంఫర్టబుల్ గా ఉండే వారితో సినిమాలు చేస్తూ వచ్చాడు. అయితే తాను నటించే సినిమాల్లో పవన్ ఫింగరింగ్ ఎక్కువగా ఉంటుందనే టాక్ ఎప్పటి నుంచో ఉంది. డైరెక్టర్ గా కూడా అనుభవం ఉన్న పవన్ కళ్యాణ్ సినిమా విషయంలో జోక్యం చేసుకుంటారని అంటుంటారు. ఇంతకముందు పవన్ నటించిన సూపర్ హిట్ సినిమా 'గబ్బర్ సింగ్' అప్పుడు కూడా ఇలాంటి కామెంట్స్ వచ్చాయి. 'దబాంగ్' చిత్రానికి రీమేక్ తెరకెక్కిన ఈ చిత్రానికి హరీష్ శంకర్ దర్శకత్వం వహించారనే విషయం తెలిసిందే. ఈ సినిమాలో పవన్ గెటప్ డైలాగ్స్ పై స్పెషల్ కేర్ తీసుకున్న హరీష్.. 'గబ్బర్ సింగ్' హిట్ లో భాగం అయ్యాడు. అయినప్పటికీ ఈ సినిమాలో పవన్ ఫింగరింగ్ ఉందనే మాటలు అప్పట్లో బాగా వినిపించాయి. అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ ని డైరెక్ట్ చేయబోయే సాగర్ కె.చంద్ర కూడా మరో హరీష్ అవుతాడేమో అని కామెంట్స్ వినిపిస్తున్నాయి. 'అప్పట్లో ఒకడుండేవాడు' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న సాగర్ కె.చంద్ర.. పవన్ కళ్యాణ్ ని డైరెక్ట్ చేసే ఛాన్స్ కొట్టేయడంతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ గా మారిపోయాడు. మలయాళ హిట్ మూవీ 'అయ్యప్పనుమ్ కోశీయుమ్' ని పవన్ – రానా లతో రీమేక్ చేసే బాధ్యతలను తీసుకున్నాడు సాగర్. ఈ చిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ డైలాగ్స్ అందించడంతో పాటు మార్పులు చేర్పులు చూస్తున్నారని సమాచారం. అయితే ఇప్పుడు ఏకే రీమేక్ లో పవన్ తో పాటు త్రివిక్రమ్ ఫింగరింగ్ కూడా ఉండే అవకాశం ఉందని.. అప్పుడు హరీష్ శంకర్ ఉన్న పొజిషన్ లో ఇప్పుడు సాగర్ ఉంటాడని ఫిలిం సర్కిల్స్ లో కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# వేడుకలకు దూరంగా ఉంటున్న ఎన్టీఆర్..? కారణమేంటో..?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో 'ఆర్.ఆర్.ఆర్' అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. కోవిడ్ నేపథ్యంలో చాలా గ్యాప్ తర్వాత తిరిగి స్టార్ట్ అయిన ఈ సినిమా షూటింగ్ లో తారక్ కూడా పాల్గొన్నాడు. చివరగా తన ఫ్యామిలీతో కలిసి దుబాయ్ వెకేషన్ కి వెళ్తూ హైదరాబాద్ ఎయిర్ పోర్టులో కనిపించిన ఎన్టీఆర్.. ఆ తర్వాత బయట ఎక్కడా కనిపించలేదు. అయితే ఈ మధ్య టాలీవుడ్ లో జరిగిన పార్టీలలో కానీ నందమూరి ఫ్యామిలీలో జరిగిన వివాహ వేడుకలో గానీ ఎన్టీఆర్ కనిపించకపోవడం అభిమానులకు నిరాశకు గురి చేస్తోంది. అలానే అనేక అనుమానాలను కూడా కలిగిస్తోందని తెలుస్తోంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు 50వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా సెలబ్రేట్ చేశారు. దీనికి టాలీవుడ్ ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

చిరంజీవి – మహేష్ బాబు – పవన్ కళ్యాణ్ – ప్రభాస్ – రామ్ చరణ్ – నాగచైతన్య – విజయ్ దేవరకొండ వారు కనిపిం చిన ఈ పార్టీలో తారక్ కనిపించ లేదు. దీనిపై అప్పుడు రకరకాల రూమర్స్ కూడా వచ్చాయి. అలానే నందమూరి జయకృష్ణ కుమారుడు చైతన్య కృష్ణ పెళ్లిలో కూడా తారక్ కనిపోయించలేదు. ఈ వివాహానికి బాలకృష్ణ దంపతులతో పాటు మోక్షజ్ఞ కూడా హాజరయ్యారు. ఇక ఎన్టీఆర్ సోదరుడు కళ్యాణ్ రామ్ సతీసమేతంగా విచ్చేసారు. అయితే ఇందులో ఎన్టీఆర్ కానీ భార్య లక్ష్మీ ప్రణతి గానీ కనిపించలేదు. దీంతో ఫంక్షన్స్ కి పార్టీలకు తారక్ దూరంగా ఉంటున్నారనే టాక్ నడుస్తోంది. అలానే 'ఆర్.ఆర్.ఆర్' లో కొత్త గెటప్ ఏదైనా రివీల్ అవకుండా ఉండటానికి బయటకు రావడం లేదేమో అనేవారు కూడా లేకపోలేదు. ఇక ఎప్పటిలాగే తారక్ ని నందమూరి ఫ్యామిలీలోని ఇతర సభ్యులు దూరం పెడుతున్నారనే కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. ఎన్టీఆర్ ఈ వేడుకలకు అటెండ్ కాకపోవడానికి కారణాలు ఏంటో తెలియదు కానీ.. అందరూ ఒకచోట చేరి ఇలాంటి ఫంక్షన్స్ లో సందడి చేసే ఫోటోలలో తారక్ లేకపోవడం మాత్రం ఫ్యాన్స్ ని కాస్త డిజప్పాయింట్ కి గురి చేస్తోందని తెలుస్తోంది.

# అవకాశం అడిగితే.. డైరెక్టర్ తనతో గడపమన్నాడు: నటి



నటనలో అవకాశాలు ఓ డైరెక్టర్ తనతో గడమన్నాడని 'దిల్ తో హ్యాపీ హై జీ' ఫేమ్ డోనాల్ బిష్ట్ ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుతం బాలీవుడ్ స్మాల్ స్క్రీన్లో దూసుకుపోతున్న డోనాల్.. వరుస అవకాశాలతో మంచి ఫామ్లో ఉన్నారు. జర్నలిస్ట్ అయిన బిష్ట్.. నటన మీద ప్రేమతో ఇండస్ట్రీలోకి ప్రవేశించారు. ఇటీవల ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో డోనాల్.. కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న అనుభవాల గురించి వెల్లడించారు. అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నప్పుడు ఓ డైరెక్టర్ తనతో చాలా నీచంగా మాట్లాడాడని.. దాంతో అతడి మీద పోలీసులకు ఫిర్యాదు చేశానని వెల్లడించారు.

**సెలక్ట్ చేశారు.. తొలగించారు..**

ప్రారంభంలో తనను ఓ షో కోసం సెలక్ట్ చేశారని రెమ్యూనరేషన్ కూడా ఫైనల్ అయిన తర్వాత ఆకస్మాత్తుగా ఆ ప్రాజెక్ట్ నుంచి తొలగించారని డోనాల్ తెలిపింది. ఈ సంఘటనతో ఇండస్ట్రీ ముంబై జనాలు అంటేనే అబద్ధం నకిలీ వ్యక్తులు అనే అభిప్రాయం తనతోపాటు కుటుంబ సభ్యులకూ ఏర్పడిందన్నారు. అయితే.. నటన మీద తనకున్న పిచ్చి వల్ల ఆడిషన్లకు వెళ్లడం మాత్రం మానలేదని చెప్పారు. ఇలా అవకాశాల వేటలో ఉండగా సౌత్లో ఇంతకన్నా భయంకరమైన అనుభవం ఎదురయ్యిందని వాపోయింది డోనా. ఓ డైరెక్టర్ అవకాశం ఇస్తాను కానీ.. అందుకు ప్రతిగా తనతో గడపాలని కోరాడని ఆవేదన చెందింది. వెంటనే అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేశానని చెప్పింది బిష్ట్. 'నేను నా కష్టాన్నే నమ్ముకున్నాను. దానివల్ల ఇండస్ట్రీలోకి రావడానికి కాస్త ఎక్కువే శ్రమించాను. కానీ సరైన మార్గంలో ఇక్కడ ప్రవేశించాను' అన్నారు. ఈ సంఘటనతో ముంబైకి మారానని.. ఆ తర్వాత తన ప్రతిభను గుర్తించిన దర్శకులు అవకాశాలు ఇవ్వడం ప్రారంభించారని చెప్పింది డోనాల్. ఆ తర్వాత నుంచి వెనక్కి చూసుకోవాల్సిన అవసరం రాలేదని చెప్పింది.

# మతులు పోగొడుతున్న బికినీ భామ వయ్యారాలు..!!



సినీ ప్రేక్షకులకు తన అందాలతో ఉత్సాహం కలిగించే బాలీవుడ్ భామ షామా సికందర్. గ్లామర్ షో లో షామా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిందని చెప్పాలి. అప్పుడెప్పుడో 'ప్రేమ్ అగ్గాన్' సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన షామా.. కెరీర్ ఆరంభంలోనే 'గ్లామర్ డాల్'గా గుర్తింపు తెచ్చుకుంది. ఇక హిందీ టీవీ ప్రేక్షకులకు అయితే షామా గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. అయితే ఫస్ట్ నుండి గ్లామర్ పాత్రలకే ప్రాధాన్యం ఇస్తుంది అమ్మడు. పలు రొమాంటిక్ వెబ్ సిరీస్లల్లో నటించిన షామా.. 70ఎంఎం స్క్రీన్ పై కనిపించేందుకు ఎన్ని దారులున్నాయో అన్నీ ట్రై చేస్తూనే ఉంది. కానీ అందరు హీరోయిన్లకు అన్ని జోనర్ లలో నటించే అవకాశం దక్కదు. కానీ షామా మాత్రం ఈ విషయంలో నెగ్గిందని చెప్పవచ్చు. ఈ భామ వయసు ముప్పై ఎనిమిది యేళ్లు.. కానీ ఆమె వయ్యారాలు చూస్తే మాత్రం ఎవ్వరూ నమ్మరు. ఇండస్ట్రీలో చేసింది తక్కువ సినిమాలే కానీ టీవీ సిరీస్ లలో ఎక్కువగా కనిపించి అభిమానులను ఏర్పరచుకుంది. ఇక రియాలిటీ డ్యాన్స్ షోలు షామాకి చాలా కామన్. ఇదివరకే మాయ అనే బోల్డ్ వెబ్ సిరీస్ లోను తన అందాలతో యువతకు మతులు పోగొట్టింది గుమ్మా. ఇక సోషల్ మీడియాలో అయితే షామా అందాలకు మిలియన్లలో ఫ్యాన్స్ ఉన్నారు. తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా అమ్మడు ఓ ఫోటోను పోస్ట్ చేసింది. ఆ ఫోటోలో షామా రెడ్ కలర్ బికినీ ధరించి స్విమ్మింగ్ పూల్ లో నిలబడిన పోజు పెట్టింది. అంతే టాప్ యాంగిల్ లో తీసిన ఫోటో కాబట్టి నెటిజన్లు పండగ చేసుకుంటున్నారు. కానీ అమ్మడు ఏది ధరించినా మినిమం ఎంటర్టైన్మెంట్ గ్యారంటీ అంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# సామ్ టూమచ్ హాట్ కిల్లర్ లుక్



ఓవైపు సినిమాలు.. మరోవైపు వెబ్ సిరీస్ లు డిజిటల్ కార్యక్రమాలు.. ఇంకోవైపు వాణిజ్య ప్రకటనలు.. అక్కినేని కోడలు సమంతకు క్షణం తీరిక చిక్కితే ఒట్టు. ఓవైపు ఆహా–తెలుగులో సామ్ జామ్ కార్యక్రమాన్ని పరుగులు పెట్టిస్తూనే.. తదుపరి నటించనున్న సినిమా స్క్రిప్టులపైనా దృష్టి సారించారట. మరో కోణంలో చూస్తే సామ్ వాణిజ్య ప్రకటనల అవకాశాల్ని విడిచిపెట్టడం లేదు. సోషల్ మీడియాల్లో సామ్ కి ఉన్న అసాధారణ ఫాలోయింగ్ దృష్ట్యా ఈ వేదికపై సామ్ బ్రాండ్ ప్రచారం హోరెత్తుతోంది. తాజాగా ఇన్ స్టాలో ప్రఖ్యాత లూయిస్ వీట్టన్ హ్యాండ్ బ్యాగ్ కి ప్రచారం చేస్తూ కనిపించింది. ఆ ఖరీదైన బ్రాండెడ్ బ్యాగ్ మాటేమో కానీ ఈ లుక్ లో నెవ్వర్ బిఫోర్ హాట్ అప్పియరెన్స్ ఫ్యాన్స్ ని క్లీన్ బౌల్డ్ చేసేసిందని చెప్పాలి. సామ్ హాట్ కిల్లర్ థై హై లుక్ ప్రస్తుతం వైరల్ గా మారింది. ఇలాంటి బ్రాండెడ్ బ్యాగ్ కొనాలంటే మినిమం 2లక్షల నుంచి ఆపై ఎంతైనా పెట్టాల్సి ఉంటుంది మరి.

## కుడి ఎడమైతే' అంటూ ఆహాలోకి రాబోతున్న బన్నీ భామ!!

కేరళ భామ అమలాపాల్ గురించి టాలీవుడ్ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేదు. ఎందుకంటే తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా ఫ్యాన్ ఫాలోయింగ్ మాత్రం బాగానే సంపాదించుకుంది. అయితే పెళ్లి తర్వాత గ్యాప్ తీసుకొని విఐపి–2తో తన సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన అమల.. ఇటీవల ఆమె సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఇదిలా ఉండగా.. తాజాగా అమలాపాల్ ఒక తెలుగు వెబ్ సిరీస్ లో నటించబోతున్నట్లు తెలుస్తుంది. అది కూడా అల్లు అరవింద్ సొంత ఓటిటి ఆహా కోసమేనట. ఈ మధ్య సినీ తారలంతా డిజిటల్ స్ట్రీమింగ్ వైపే దృష్టి పెడుతున్నారు. దాంతో ఫిల్మ్ ఇండస్ట్రీస్ కూడా డిజిటిల్ వైపు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే అల్లు అరవింద్ ఆహా ఓటిటి కోసం కొత్తగా సినిమాలు ప్రోగ్రాంలతో పాటు వెబ్ సిరీస్లను ప్లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు వాళ్ళతో పాటు పరబాషా నటులను కూడా ఆహా లోకి తీసుకొస్తున్నారు. తాజాగా ఆ లిస్టులోకి అమలాపాల్ కన్నడ డైరెక్టర్ పవన్ కుమార్ చేరారు. కన్నడలో హిట్ సినిమాలు తీసిన పవన్.. అమలాపాల్ తో 'కుడి ఎడమైతే' అనే వెబ్ సిరీస్ రూపొందిం చనున్నాడట. ప్రస్తుతం అదే వెబ్ సిరీస్ కోసం అమలాపాల్ పవన్ ఓకే చెప్పినట్లు సమాచారం. ఆహా కోసం అల్లు ఫ్యామిలీ చిన్న నుండి పెద్దస్టార్స్ వరకు అందరికి అవకా శాలు ఇస్తున్నారని సినీవర్గాలలో టాక్. ఇక ఇప్పటికే హిందీలో మహేష్ భట్ జియో స్టూడియోస్ తెరకెక్కిస్తున్న వెబ్ సిరీస్లో అమలాపాల్ నటిస్తోంది. ఆల్రెడీ ఈ భామ అల్లు అర్జున్ రాంచరణ్ లతో సినిమాలు చేసేసింది. చూడాలి మరి ఆహాకి అమల ఎలా హెల్ప్ అవుతుందో..!

# ప్చ్..! ఇరుకు కారవాన్‌లో చీర కట్టేప్పుడు..!!



అడక్కపోతే అమ్మయినా పెడుతుందా? అంటే డౌటే. సమస్య ఇదీ అని చెప్పకపోతే ఎలా తెలుస్తుంది. అలాంటి ఒక సమస్య వచ్చినప్పుడు ఎంతో ధైర్యంగా దానిని తన దర్శకుడికి చెప్పి పరిష్కారం కనుగొందిట సాయి పల్లవి. అందుకేగా ఈ అమ్మడు అంటే తన గురించి తెలిసినవారంతా పడి చచ్చేది! అది ఫిదా షూటింగ్ టైమ్. అప్పట్లో తాను చీర కట్టుకోవాల్సిన సన్నివేశానికి రెడీ అవుతోంది. అయితే చీర ఎక్కడ కట్టుకోవాలి. తనకో కారవాన్ ఉంది. అందులోకి వెళ్లి చీర కట్టుకునే ప్రయత్నం చేస్తుంటే చాలా అసౌకర్యంగా అనిపించిందట. అసలే ఇరుకు కారవాన్ కావడంతో చీర కట్టుకునేందుకు నానా ఇబ్బంది ఎదురైంది. అయితే అదే విషయాన్ని నేరుగా దర్శకుడు శేఖర్ కమ్ముల వద్దకు వెళ్లి అడిగేసిందట సాయి పల్లవి. ఆమె సహనటుడు వరుణ్ తేజ్ పొడగరి.. తనకు పెద్ద కారవాన్ ఉంది. అయినా అక్కడికి వెళ్లకుండా సాయి పల్లవి తన దర్శకుడు శేఖర్ కమ్ముల వద్దకు వెళ్లి ఆమె అసౌకర్యాన్ని వివరించారు. శేఖర్ తనకు అండగా నిలిచి సౌకర్యం విషయంలో రాజీ పడవద్దని చెప్పారట. మనం మనదైన స్వరం కలిగి ఉండటం చాలా ముఖ్యం అని అతను ఆమెకు నేర్పించారట. అభిప్రాయాలను బలంగా ఎలా వినిపించాలో నేర్పించిన వ్యక్తిగా సాయి పల్లవి కమ్ములను గౌరవిస్తారు. తనకు ఆయన గౌరవం ఇస్తారు. మనం మన అభిప్రాయాన్ని చెప్పకపోతే.. నోరు విప్పకపోతే ఎవరు అండగా నిలుస్తారు? కమ్ముల నేర్పించినది ఇదే!! అని సాయి పల్లవి వెల్లడించారు. ట్విస్ట్ ఏమిటంటే... వరుణ్ తేజ్ ఆమె అసౌకర్యం గురించి తెలుసుకున్నప్పుడు.. అతను తన గదిని ఉపయోగించుకోమన్నారట. తద్వారా తనకు కావాల్సిన దాని విషయంలో రాజీ పడాల్సిన అవసరం లేకుండా పోయిందని సాయి పల్లవి వెల్లడించారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar, Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,